PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 44, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 04 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..



- అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది.
- దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన 'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.

అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన

2లో

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్



- వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది.
- శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.

వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది. శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం మిగతా 2లో

## అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు



- అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు. శాసన ప్రక్రియను పాటించలేదు.
- ప్రస్తుత రూపంలోని అమరావతి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- మండలిలో చర్చించకుండా తీర్మానం చేశారు.

న్యూఢిల్లీ: అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు. శాసన ప్రక్రియను పాటించలేదు. ప్రస్తుత రూపంలోని అమరావతి బిల్లును మిగతా 2లో

### అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం..
## ఇది చారిత్రాత్మక దినం

**ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది**

**మద్దతిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు'**

**"గత ఐదేళ్లు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారు.**

**'ఏకైక రాజధాని నా రాజధాని అమరావతి'**

**ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్**

- ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
- ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో పూర్తి చేసిందని ప్రశంసించారు.
- ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు.
- దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.
- గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు.
- డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో మిగతా 2లో

### 482 మంది వైద్యులకు
## నియామక ఉత్తర్వుల జారీ

ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా శాశ్వత ప్రాతిపదికన (రెగ్యులర్ )482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ (13/2025) జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా శాశ్వత ప్రాతిపదికన (రెగ్యులర్ )482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మిగతా 2లో

## 2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు



- నిర్భయంగా ఓటేయండి.. టీఎంసీని బంగాళాఖాతంలో కలపండి
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు.
- పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు.

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి మిగతా 2లో

### కరుణామయుడైన ఏసు ప్రభువు
## జీవితమే త్యాగానికి చిహ్నం.

**గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్ జగన్ సందేశం**

- వైఎస్ జగన్‌ని ఆశీర్వదించిన క్రైస్తవ మత పెద్దలు
- వైఎస్ జగన్ ఎదుట కన్నీరు పెట్టుకున్న వృద్ధ మహిళా రైతు
- వైఎస్ జగన్‌ను కలిసిన ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు
- గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశం ఇచ్చారు.



గుడ్ ఫ్రైడే సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశం ఇచ్చారు. "మానవాళి కోసం జీసస్ మహాత్యాగం చేశారు. కరుణామయుడైన మిగతా 2లో

### రాజధాని రైతులు, మహిళల
## త్యాగాలు వృథా కాలేదు

**ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి**

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పార్లమెంట్లో అమరావతి బిల్లు పాస్ కావడంపై హర్షం
- కేంద్రానికి, ప్రధాని మోడీకి, ఎంపీలకు మంత్రి సవిత ధన్యవాదాలు
- రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పరుగులు



పార్లమెంట్ లో అమరావతి బిల్లు పాస్ కావడంతో, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చుకోదగిన రాజధాని నిర్మాణం కాబోతోందని, మిగతా 2లో

## ఈ సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది



- రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.
- పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.
- ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

### గ్రహణం వీడింది..
## విజయం జరుపుకుందాం

**ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుందాం**

**ప్రధాని మోడీతో మంత్రి నారా లోకేశ్ భేటీ..**

**'అమరావతి బిల్లు' ఆమోదంపై కృతజ్ఞతలు**

- అమరావతి (మంగళగిరి) శాలువాతో ప్రధాని మోదీకి సత్కారం
- మన రాజధాని సంస్కృతిని, హస్తకళను దేశ రాజధాని సాక్షిగా గౌరవించారు!
- ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదముద్రపడింది.
- ఉభయసభల్లోనూ చర్చించిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి చట్టబద్ధత పొందింది.
- ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.
- కేంద్రప్రభుత్వానికి, ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఘటనలపైనా ఆయన స్పందించారు.
- అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని, ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు.
- గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని, ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని పిలుపునిచ్చారు.



ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదముద్ర పడింది. ఉభయసభల్లోనూ చర్చించిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి చట్టబద్ధత పొందింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వానికి, ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ఘటనలపైనా మిగతా 2లో

## అసిస్టెంట్ కమిషనర్ గోపాల్‌రావు ఇల్లు కూల్చేస్తా




- 'కేసీఆర్ కాళ్లు పట్టుకున్నైనా సరే.. నీ ఇంటి సంగతి చూస్తా'
- బందరు లో పని చేస్తున్న మున్సిపల్ అధికారులకు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.
- తాము అధికారం వచ్చిన వెంటనే తామేంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు.

బందరు లో పని చేస్తున్న మున్సిపల్ అధికారులకు మాజీ మంత్రి పేర్ని నాని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..

'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి 322 అడుగుల భారీ సూపర్ రాకెట్ నలుగురు వ్యోమగాములతో నింగిలోకి దూసుకెళ్లింది. అయితే, అందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ మిషన్‌లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు చంద్రుడి దిశగా ప్రయాణిస్తున్నారు. వారిలో చంద్రుడి వైపు వెళ్తున్న మొదటి మహిళగా క్రిస్టినా కోచ్ రికార్డు సృష్టించారు. విక్టర్ గ్లోవర్, వీరితో పాటు కమాండర్ రీడ్ వైజ్‌మాన్, కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్ ఈ బృందంలో ఉన్నారు.

మిషన్ ప్రధాన లక్ష్యం ఇదే..

ఈ మిషన్ సుమారు 10 రోజుల పాటు కొనసాగుతుంది. వ్యోమగాములు చంద్రుడి ఉపరితలంపై దిగరు కానీ, చంద్రుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి తిరిగి భూమికి చేరుకుంటారు. ఓరియన్ వ్యోమనౌకలోని లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ వ్యవస్థలను పరీక్షించడం ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశం. ఒకవేళ ఆర్టెమిస్-II విజయవంతం అయితే, తర్వాత దశలో ఆర్టెమిస్-III ద్వారా 2028లో మానవులను నేరుగా చంద్రుడిపైకి దింపాలని నాసా ప్రణాళికలు రచిస్తోంది. 'మనం తిరిగి చంద్రుడిపైకి వెళ్తున్నాం.. ఈసారి అక్కడే నివసించేందుకు, కొత్త విషయాలను నేర్చుకునేందుకు వెళ్తున్నాం' అని నాసా అడ్మినిస్ట్రేటర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్

కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.ఇరాన్‌ను అణిచివేసి.. రాతి యుగం నాటికి పంపుతానన్న ట్రంప్ వ్యాఖ్యలకు స్పందిస్తూ.. భారీ స్థాయిలో దాడులు చేస్తామని అమెరికా, ఇజ్రాయెల్‌లను ఇరాన్ హెచ్చరించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా ప్రెస్ టీవీ వెల్లడించింది.ఖాతం అల్-అన్బియా సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ ప్రతినిధి విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలను దెబ్బతీశామన్న అమెరికా వాదనలను ఇరాన్ తోసిపుచ్చింది. ఇరాన్ సైనిక శక్తిపై అమెరికా వద్ద ఉన్న సమాచారం అసంపూర్ణంగా పేర్కొంది. టెహ్రాన్ క్షిపణి, డ్రోన్ దాడి సామర్థ్యాలను భారీగా తగ్గించామన్న ట్రంప్ వాదనలను కొట్టిపారేస్తూ.. ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి వాషింగ్టన్‌కు ఏమీ తెలియదంటూ ఖాతమ్ అల్-అన్బియా ప్రతినిధి పేర్కొన్నారు."మా వ్యూహాత్మక క్షిపణి ఉత్పత్తి కేంద్రాలు, సుదూర శ్రేణి దాడి డ్రోన్లు, ఆధునిక వాయు రక్షణ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ పరికరాలను నాశనం చేశామని అనుకోవద్దు. అటువంటి అంచనాలు మీరు చిక్కుకున్న ఊబిని మరింత లోతుగా చేస్తాయి. మీరు దెబ్బతీశామని భావిస్తున్న ప్రాంతాలు చాలా స్వల్పమైనవి. మా వ్యూహాత్మక సైనిక ఉత్పత్తి మీకు తెలియని.. మీరు చేరుకోలేని రహస్య ప్రాంతాల్లో జరుగుతోంది" అని ఇరాన్ పేర్కొంది. అమెరికా దురాక్రమణకు దిగిందని ఆరోపిస్తూ.. ప్రతీకార చర్యలు కొనసాగుతాయి. ఈ యుద్ధం అమెరికా లొంగిపోయే వరకు ఆగిపోదు.. భవిష్యత్తులో మరిన్ని వినాశకరమైన దాడులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలంటూ తమ్ అల్-అన్బియా ప్రతినిధి హెచ్చరించారు.

## అమరావతి పేరుతో పెద్ద డ్రామా చేశారు

వ్యతిరేకిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం రాజ్యసభలో అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు.మండలిలో చర్చించకుండా తీర్మానం చేశారు. రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది.. కేంద్ర ప్రభుత్వమే అఫిడవిట్ దాఖలు చేసింది.ఇప్పుడెలా రాజధానిపై బిల్లును ప్రవేశపెట్టారు. రైతుల నుంచి 50వేల ఎకరాలు తీసుకున్నారు. ఇప్పటివరకు శాశ్వత నిర్మాణాలు జరగలేదు. ఒక్కో ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చు అవుతుందని చెప్తున్నారు. రూ.2లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు?. ఇప్పటికే వడ్డీలకు రూ.20వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి. అమరావతి కోసం ఎనిమిదేళ్లలో రూ.7వేల కోట్లు ఖర్చు చేశారు. రెండేళ్లలోనే రూ.3.40లక్షల కోట్లు అప్పు చేశారు.అమరావతి వరదలతో మునిగిపోతుందని ఆధారాలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమే మేం మూడు రాజధానులు చెప్పాం. అమరావతిని శాసన రాజధానిగా పెట్టాం. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా కర్నూల్‌ను జ్యూడీషియల్ క్యాపిటల్‌గా పెట్టాం. అమరావతిలో ప్రతి చదరపు అడుగుకు.. రూ.12వేలకు పైగా ఖర్చుపెడుతున్నారు. అమరావతి పేరుతో.. కుంభకోణాలు చేస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. అనంతరం రాజ్యసభ నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు వాకౌట్ చేశారు.

## 2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు

అమిత్ షా విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "టీఎంసీని బంగాళాఖాతంలోకి విసిరేయండి. పశ్చిమ బెంగాల్ ప్రజలు భయపడకుండా ఓటు వేసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ను గద్దె దించండి. ఈసారి ఎవరూ భయపడకూడదు. బెంగాల్ ఓటర్లను ఎవరూ అడ్డుకోలేరు. భవానీపురంలో సువేందు అధికారికి మద్దతు ఇవ్వండి. రాష్ట్రంలో మార్పు తీసుకురావాలి. అధికార టీఎంసీ పార్టీపై అవినీతి ఆరోపణల మచ్చ ఉంది. పశ్చిమ బెంగాల్‌లో మార్పు వస్తుంది. కానీ భవానీపూర్‌లో మార్పు కావాలా.. లేదా? మా అభ్యర్థి సువేందు అధికారికి మీ ఓట్లు వేయాలని కోరడానికి ఇక్కడికి వచ్చాను. 2014 నుంచి మోదీ జీపై నమ్మకం ఉంచిన వారు మార్పు చూశారు. గతంలో మమత ఒక ఎన్నికలో ఓడిపోయారు, ఈ సారి బెంగాల్ అంతటా ఓడిపోతారు. ఎక్కడ చూసినా ఈ ప్రభుత్వం మారాలనే స్వరం వినిపిస్తోంది. మమతకు బైబై చెప్పండి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం చేయడానికి 15 రోజులు రాష్ట్రంలో ఉంటాను" అని చెప్పారు.భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. ఆయన ఇవాళ (ఏప్రిల్ 2న) నామినేషన్ దాఖలు చేశారు. 294 సభ్యులు ఉండే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఓటింగ్ ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో (రెండు దశల్లో) జరుగుతుంది. ఓట్ల లెక్కింపు మే 4న ఉంటుంది. 2021లో ఎనిమిది దశల్లో జరిగిన ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ 213 స్థానాలతో ఘన విజయం సాధించింది. బీజేపీ 77 స్థానాలు దక్కించుకుంది.పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజధాని కోల్‌కతాలో బీజేపీ గురువారం నిర్వహించిన ర్యాలీలో షా ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార టీఎంసీపై, సీఎం మమతా బెనర్జీపై కీలక వ్యాఖ్యలు చేశారు.టీఎంసీ గూండాలకు ఈసారి ఓటర్లు ఎవరూ భయపడవద్దని అమిత్ షా సూచించారు. "ఈసారి ఓటర్లకు భయం లేదు. బెంగాల్ ఓటర్లు ఓటు వేయకుండా ఏ గూండా అడ్డుకోలేడు. భయం లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలి. భవానిపూర్‌లో మార్పు కోరుకుంటున్నారా.. లేదా..? మీరు సువేందు అధికారికి ఓటు వేయాలి అని అడిగేందుకు ఇక్కడికి వచ్చాను. ఈసారి బెంగాల్‌లోనే కాకుండా.. మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్‌లో కూడా మార్పు రాబోతుంది" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బెంగాల్ బీజేపీ అధ్యక్షుడైన సువేందు అధికారి మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దెదించడంతోపాటు మమత నియోజకవర్గంలోనే ఆమెను ఓడించాలనే లక్ష్యంతో బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది.గురువారం నాడు సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేశారు.

## ఈ సమయంలో ఎంపీగా ఉండడం సంతోషంగా ఉంది

రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని ధన్యవాదాలు తెలిపారు.

## అసిస్టెంట్ కమిషనర్ గోపాల్‌రావు ఇల్లు కూల్చేస్తా

తాము అధికారం వచ్చిన వెంటనే తామేంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. బందరులో అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేయడంపై పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్, పోలీసు అధికారులపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ఎక్కడ ఉన్నా బందరు తీసుకొచ్చి తామేంటో చూపిస్తామన్నారు. ఇప్పుడు మంత్రి కొల్లు రవీంద్రకు తొత్తులుగా పని చేసిన ప్రతి ఒక్కరినీ వదలిపెట్టేది లేదన్నారు. ఇదే పోలీసులను పెట్టి తమ ఇళ్లను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. కుమ్మర్లు, తూర్పుకాపుల ఇళ్లను కూల్చివేసిన బాధ ఏంటో చూపిస్తామన్నారు. జేసీబీలు, గుణపాలు దిగితే ఎలాగుంటుందో ఇదే మున్సిపల్ కమిషనర్ బాపిరాజు చౌదరికి తెలిసేలా చేస్తానన్నారు. బందరు వదిలి వెళ్లిపోయినా అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు ఇంటి సంగతి చూస్తానని ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర చెప్పినట్లు ఆడుతున్న మున్సిపల్ కమిషనర్ బాపిరాజు చౌదరిని కూడా వదిలిపెట్టమని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు. ఏసీపీ ఇంటికి ప్లాన్ లేదని, పీపీవో, పీపీఎస్ ఇళ్లను కూడా కూల్చేస్తామని హెచ్చరించారు.మచిలీపట్నంలో ఆరో వార్డులో అక్రమంగా కూల్చేసిన ఇంటిని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. మంత్రి కొల్లు రవీంద్ర, పోలీసులు, అధికారుల తీరుపై పేర్ని నాని మండిపడ్డారు. మంత్రి కొల్లు రవీంద్రకు పేర్నినాని మాస్ వార్నింగ్ ఇచ్చారు. పేదల గుండెల్లో ప్రొక్లెయిన్లు దించి వారికి నొప్పి కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు."మూడేళ్లు ఆగు కొల్లు రవీంద్ర. పేదల గుండెల్లో నువ్వు దింపిన గునపాల నొప్పి నీకు కూడా చూపిస్తా. 2029లో వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే ఇదే బాపిరాజును బందరు తీసుకొస్తా. ఇదే బాపిరాజు చౌదరిని మళ్లీ బందరు మున్సిపల్ కమిషనర్‌గా తీసుకొస్తా. పేదల గుండెల్లో నొప్పి ఎలా ఉంటుందో నీకు కూడా రుచి చూపిస్తా. నీకు, నీ పెన్ డ్రైవ్‌లు దాచి నిన్ను అడిస్తున్నవాడికి చెబుతున్నా. జేసీబీ బక్కెట్లు దిగితే నొప్పి ఎలా ఉంటుందో చూపిస్తా. ఇదే బాపిరాజు.. ఇదే పోలీసులను బందరు తీసుకొస్తా.అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు.. నువ్వు ఎక్కడికి పారిపోయినా వదలను. బందరు కాదు.. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాసరే.. నువ్వు తెలంగాణ వెళ్తే.. అవసరమైతే కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా సరే.. నీ ఇంటి సంగతి చూస్తా. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆలోచన చేయాలి. మున్సిపల్ కమిషనర్ మిమ్మల్ని రాతపూర్వకంగా బందోబస్తు ఇవ్వాలని అడిగారా?. కొల్లు రవీంద్ర తానా అంటే మీరు తందానా అనడం భావ్యమేనా?. మున్సిపల్ కమిషనర్ మిమ్మల్ని బందోబస్తు అడిగితే ఆ లెటర్‌ను మీడియాకు విడుదల చేయండి.

## అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం.. ఇది చారిత్రాత్మక దినం

పూర్తి చేసిందని ప్రశంసించారు. ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు.దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు.డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తిచేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామని పునరుద్ఘాటించారు.ఏపీ రాజధాని అమరావతి విషయంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, మన రాష్ట్రానికి సంబంధించి ఈ రోజు ఒక చారిత్రాత్మక దినంగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమరావతి బిల్లు నేడు రాజ్యసభలో ఆమోదం పొందబోతోందని, దీంతో పార్లమెంట్‌లో ఆమోద ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ఐదేళ్లు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారు. అమరావతి అంటే సెంటిమెంట్. కానీ ఆ పేరు వింటేనే జగన్‌కు కంపరంగా ఉంటుంది. అందుకే నిత్యం విషం కక్కుతున్నారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టపడక 'మావిగన్' అని వింత పేరుతో పిలుస్తున్నారు. గతంలో 'ఎస్ఆర్ఎం అమరావతి' అని ఉంటే దాన్ని ఎస్ఆర్ఎంగా మార్పించారు. అమరావతి పట్ల ఆయనకున్న ద్వేషం భవిష్యత్తులోనూ మారదని నిన్నటితో మరోసారి స్పష్టమైంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.బిల్లు ఆమోదం పొందినందుకు ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో సంబరాలు జరపాలని కూటమి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తాను మధ్యాహ్నం రాజధాని శంకుస్థాపన జరిగిన ఉద్దండరాయునిపాలెం వెళ్లి వేడుకల్లో పాల్గొంటానని తెలిపారు.

దేశంలోని పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన నీరు, మట్టి ఉన్న పవిత్ర ప్రాంతంలో సంకల్పం తీసుకుంటానని చెప్పారు."గతంలో 'మీకు 3 రాజధానులా' అని ఎగతాళి చేశారు. ఇప్పుడు 'ఏకైక రాజధాని నా రాజధాని అమరావతి' అని ప్రతి ఒక్కరూ గౌరవంగా చెప్పుకునే రోజు వచ్చింది. రాజధానికి స్థిరత్వం కల్పించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాకు, మద్దతిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను కూడా సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సాధించిన విజయమని మనోహర్ అభివర్ణించారు. సాయంత్రం జరిగే సంబరాల్లో జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొంటాయని వారు స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు.ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు.వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది.ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మేం పాలకులం కాదు. సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయన్నారు. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం అని చెప్పారు. ఆ ఉద్దేశంతోనే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతోందన్నారు.

## గ్రహణం వీడింది.. విజయం జరుపుకుందాం

ఆయన స్పందించారు. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని, ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు. గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని, ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని పిలుపునిచ్చారు. మన రాజధాని మన గౌరవం అని, దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయాలని **#APThanksIndia** హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు.ఆంధ్రప్రదేశ్, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈరోజు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లో 'అమరావతి పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026' విజయవంతంగా ఆమోదం పొందిన నేపథ్యంలో, కోట్లాది మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ఆయన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ చారిత్రాత్మక బిల్లు ద్వారా అమరావతిని రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధం చేసినందుకు ప్రధానిని శాలువాతో సత్కరించారు. ఈ భేటీలో లోకేశ్‌తో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీఏ కూటమి ఎంపీలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరావతి రైతుల అసాధారణ పోరాటాన్ని లోకేశ్ ప్రధానికి వివరించారు. తమ భూములను స్వచ్ఛందంగా పూలింగ్‌కు ఇచ్చి, ఐదేళ్ల పాటు అనిశ్చితిలోనూ పట్టువదలకుండా పోరాడిన వేలాది మంది రైతుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. ఆ రైతుల ఆశయాలకు అనుగుణంగా అమరావతిని ఒక అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం మద్దతునివ్వాలని కోరారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలిసి బిల్లు ఆమోద ప్రక్రియలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా లభించడంతో ఏపీ అభివృద్ధి ఇక అప్రతిహతంగా సాగుతుందని లోకేశ్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఐదు కోట్ల ఆంధ్రుల దశాబ్దాల నిరీక్షణకు, వేలాది మంది రైతుల త్యాగానికి ఎట్టకేలకు ఒక చట్టబద్ధమైన విజయం లభించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు లోక్‌సభలో భారీ మెజారిటీతో ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన తరుణంలో, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ భేటీలో ఒక ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. తనను గెలిపించిన రాజధాని ప్రాంతంలోని మంగళగిరి నియోజకవర్గ నేతన్నల నైపుణ్యానికి ప్రతీకగా, అత్యంత నైపుణ్యంతో నేసిన మంగళగిరి చేనేత శాలువాతో ప్రధాని మోదీని లోకేశ్ ఘనంగా సత్కరించారు. మన సంస్కృతిని, హస్తకళను దేశ రాజధాని నడిబొడ్డున గౌరవించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.ఏపీ అసెంబ్లీ పంపిన తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరిగింది. దేశంలోని అన్ని పార్టీలను అమరావతి వైపు నిలిపి, బిల్లుకు చట్టబద్ధత వచ్చేలా చేసిన ప్రధాని వ్యూహాన్ని లోకేష్ కొనియాడారు. బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని, కూటమి పార్టీల ఎంపీలను అభినందించారు."ఇచ్చిన మాటకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వం అమరావతికి అండగా నిలిచింది" అని లోకేష్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గతంలో అమరావతి విషయంలో ఏర్పడిన అనిశ్చితికి ఈ బిల్లుతో తెరపడింది. పార్లమెంటు సాక్షిగా జరిగిన ఈ ఆమోదం, అమరావతి నిర్మాణానికి అడ్డంకులు తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోలేని విధంగా బలమైన పునాది వేసింది."ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరింది. అమరావతి అంటే కేవలం ఒక నగరం కాదు, అది ఆంధ్రుల ఆత్మగౌరవం. ఆ ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేసిన ప్రధానికి ధన్యవాదాలు." --- నారా లోకేష్ఈ విజయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది!ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన హామీ లభించింది. ఈ మేరకు ప్రవేశపెట్టిన ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదముద్ర వేశాయి. ఈ చారిత్రాత్మక పరిణామం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ఆ) వేదికగా స్పందిస్తూ... "రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధానికి చట్టబద్ధత లభించింది" అని హర్షం వ్యక్తం చేశారు.

## కరుణామయుడైన ఏసు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నం.

ఏసు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నం. ఆ ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు.. ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘట్టాలు..మనుషులపై ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, నిస్వార్థ జీవనం.. ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా ఈ లోకానికి జీసస్ ఇచ్చిన సందేశాలు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.వైఎస్ జగన్‌ను క్రైస్తవ మత పెద్దలు కలిశారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా జగన్‌కు ఆశీర్వాదాలు ఇచ్చారు. మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుని ఆశీస్సులు ఉండాలంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, బొల్లవరపు జాన్ వెస్లీ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్, ఆర్చ్ బిషప్ ఎన్‌జెఎస్‌డి రాజు - ఇండియన్ క్రిస్టియన్ మిషన్, బిషప్ సంజీవరావు - బైబిల్ మిషన్, బిషప్ సైమన్ సీజర్ - మెట్రోపాలిటన్ చర్చెస్, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.రాజధాని కోసం రాయపూడిలో తన భూమిని అక్రమంగా లాక్కున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఎదుట అమరావతి వృద్ధ మహిళా రైతు శేషగిరమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ శేషగిరమ్మ గురువారం వైఎస్ జగన్‌ను కలిశారు.రాజధాని కోసం రాయపూడిలో తన భూమిని అక్రమంగా లాక్కున్నారని, నష్టపరిహారం ఇవ్వకుండా తనను మోసం చేశారని వాపోయారు. తనకు న్యాయం చేయాలని రెవెన్యూ, సీఆర్డీఏ అధికారుల చుట్టూ తిరిగినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఈ సందర్భంగా శేషగిరమ్మకు వైఎస్ జగన్ ధైర్యం చెప్పారు. ఆమెకు న్యాయం జరిగే వరకూ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో శేషగిరమ్మ కుటుంబ సభ్యులు బ్రహ్మేంద్ర కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికపై వైఎస్ జగన్ నాయకత్వం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.వైఎస్ జగన్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, న్యాయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో బార్ కౌన్సిల్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

## రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు

స్వర్ణాంధ్రప్రదేశ్ కు బలమైన పునాదులు పడుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి, కేంద్రమంత్రులు అమిత్ షాకు, నిర్మలా సీతారామన్ కు, పార్లమెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జగన్ మైండ్ పని చేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ ... నేడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చోడి చేతికి అధికారం ఇచ్చి ఏం జరిగిందో ప్రజలందరూ గమనించారని, భవిష్యత్తులో జగన్ కు ప్రజలు అధికారం ఇవ్వడం కల్లని అని అన్నారు. రాజ్యసభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో, మంత్రి సవిత నేతృత్వంలో గురువారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పట్టణ ప్రజలను, కూటమి నాయకులను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. నేడు నవ్యాంధ్రప్రదేశ్ కు శుభ దినమన్నారు. బుధవారం లోక్ సభలో, నేడు రాజ్యసభలో అమరావతికి బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీల ఎంపీలూ ఆమోదం తెలపడం ఆనందకరమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చదగిన రాజధానిగా అమరావతి ఆవిర్భవించనుందన్నారు. ఇప్పటికే సైబారాబాద్ ను నిర్మించి హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కూర్చోడానికి సీటు కూడా లేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, సీమాంధ్రుల కలలు నెరవేర్చడానికి సీఎం చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి నడుం బిగించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా, తమ రాష్ట్రానికి రాజధాని ఉండాలన్న తపనతో, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో అమరావతి ప్రాంత రైతులు ఉచితంగా 33 వేల ఎకరాలు ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో రూపాయి కూడా ఖర్చు చేయకుండా వేల ఎకరాలు సేకరించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. పిచ్చోడి చేతికి రాయి దొరికినట్లు...అందివచ్చిన అధికారంతో జగన్ అమరావతిని, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారన్నారు. ఆయన అసమర్థ పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతుల త్యాగం వృథా కాలేదని, పార్లమెంట్ సాక్షిగా అయిదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధానికి చట్టబద్ధత లభించిందన్నారు. అమరావతిపై జగన్ కుట్ర పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

## 482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వుల జారీ

శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ (13/2025) జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎంబీబీఎస్ అర్హతతో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనల ప్రకారం ఎంపిక చేసిన జాబితాను మార్చి 11న నియామక బోర్డు ప్రకటించింది. దీనికి అనుగుణంగా స్పోర్ట్స్ కేటగిరి మినహాయించి 611 పోస్టుల భర్తీ చర్యల్లో భాగంగా ఎంపికైన వారి నుంచి సోమవారం ఉదయం 11 నుంచి మంగళవారం రాత్రి 9 గంటల వరకు ఆప్షన్లు (ఐచ్ఛికాలు) స్వీకరించారు. తొలుత ప్రకటించిన సమయం కంటే అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు ఆప్షన్ల నమోదు సమయాన్ని అదనంగా పెంచారు. నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్ లో జరిగింది.611 పోస్టులకుగాను 482 మంది అభ్యర్థులు స్పందించారు. నియమ నిబంధనలు అనుసరించి, వీరందరికీ ఆన్లైన్ ద్వారానే బుధవారం పోస్టింగు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగిత రహితంగానే ఈ ప్రక్రియ మొత్తం జరిగింది. ఇంతకుముందు వరకు జూమ్ కాన్ఫరెన్స్ విధానంలో డిస్ప్లే చేసిన ఖాళీలకు అనుగుణంగా అభ్యర్థులు స్థానాలు ఎంపికచేసుకుని పోస్టింగులు పొందారు. ఈ సారి నియామకాల్లో మరింత పారదర్శకత పెరిగేలా ఆన్లైన్ కౌన్సెలింగ్ను నిర్వహించారు. ఆసుపత్రుల వారీగా ప్రకటించిన పోస్టులన్నింటికీ ప్రాధాన్య క్రమంలో అభ్యర్థులు ఆప్షన్లు ఇచ్చుకున్నారు. దీని ప్రకారం ఆన్లైన్ ద్వారానే అభ్యర్థులకు పోస్టింగులు ఉత్తర్వులు జారీచేసినట్లు ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి వెల్లడించారు పోస్టింగులు ఇచ్చిన 482లో కొన్ని ట్యూటర్ల పోస్టులు ( బోధన ఆస్పత్రులు) ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలోనే అత్యధికంగా కడప జిల్లాలో 52 మందికి పోస్టింగులు ఉత్తర్వులు ఇచ్చారు తరువాత అనంతపురం-34, శ్రీకాకుళం-31, కాకినాడ-29, కర్నూలు-27, పల్నాడు-26, ఎన్టీఆర్-23, నంద్యాల-19, కృష్ణా-19, ప్రకాశం-17, ఏలూరు-17, విజయనగరం- 16, పశ్చిమగోదావరి-15, గుంటూరు-14, పార్వతీపురం మన్యం-14, అంబేద్కర్ కోనసీమ-13, అల్లూరి సీతారామరాజు-13, ఈస్ట్ గోదావరి- 12, వైజాగ్-12, చిత్తూరు-12, మార్కాపురం-11, సత్యసాయి-11, అన్నమయ్య-10, నెల్లూరు జిల్లాలో పది చొప్పున పోస్టుల భర్తీ ఉత్తర్వులు ఇచ్చామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి చెప్పారు. మిగిలిన జిల్లాల్లో పది కంటే తక్కువగా పోస్టింగు ఉత్తర్వులు ఇచ్చినట్లు వెల్లడించారు. స్పోర్ట్స్, ఎక్స్ సర్వీస్మెన్ కేటగిరిలో ఉన్న 19 పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. 2024, డిసెంబరులో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జారీచేసిన నోటిఫికేషన్ ద్వారా 392 మంది వైద్యాధికారులు పోస్టింగులు పొందారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు.కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చున్నారు..'15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది.

# కోరుకొండ వడ్డీల పేట శ్రీరామాలయం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు

**- అన్నసమారాధన కార్యక్రమానికి 1,40,000 రూపాయలు విరాళం**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం కోరుకొండలోని వడ్డీల పేటలోని నూతన రామాలయం, విగ్రహ పున:ప్రతిష్ఠ మహోత్సవాలు గత మూడు రోజులు నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని, శుక్రవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆలయం వరకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ ర్యాలీగా తరలించారు. మహిళలు హారతులు పట్టారు. కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించి, సీతారాముల వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అందరు కలిసికట్టుగా ఉండి, ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కొంతమంది విదేశీయులు, స్వార్థపరులు అన్నదమ్ముల కలిసి ఉంటున్న, మన మధ్య చిచ్చుపెట్టి మన దేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు మనమందరం సమీష్టంగా ఎదుర్కోవాలన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,40,000 రూపాయలు విరాళం ప్రకటించారు. తీన్మార్ డప్పు బృందానికి 15 మందికి 500 రూపాయలు చొప్పున 7,500 రూపాయలు అందించారు. అలాగే గతంలో ఆలయంలో సీతారాములు, లక్ష్మణ్, హనుమాన్ విగ్రహాలకు 1,60,000 రూపాయలు, ఆలయానికి రంగులు వేయించడానికి 2 లక్షలు రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, రాయపాటి సత్యనారాయణ, ఆనం చెల్లరావు, పచ్చారి నరసింహరావు, చింతల కన్నారావు, బత్తిన వీరాంజనేయులు, పలకంశెట్టి శ్రీను, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## 'స్నేహం కోసం ప్రాణం పెట్టే నైజం గణేష్ కే సొంతం..'

**నమ్ముకున్న వాళ్ళ కోసం ఎంతకైనా తెగించే మనస్తత్వం ..' - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వెల్లడి**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); వేలమంది స్నేహితులను సంపాదించుకోవడమే కాకుండా స్నేహం కోసం ప్రాణం పెట్టే మనస్తత్వం కలిగిన వ్యక్తి జక్కంపూడి గణేష్ అని వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొ న్నారు. ఈనెల నాలుగో తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి యువ జన విభాగం మాజీ రీజినల్ కోఆర్డినేటర్, యువనేత జక్కంపూడి గణేష్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా శుక్రవారం రాజమహేంద్రవరం దేవి చౌక్ ఏరియాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాజా ప్రారంభించారు. నగరానికి చెందిన అంబు లూరి నాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున యువకులు పాల్గొని రక్తదానం చేశారు. డాక్టర్ వైయస్సార్, జక్కం పూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ బ్లడ్ బ్యాంక్ ప్రతి నిధులు యువకుల నుంచి రక్త సేకరణ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజా మాట్లాడుతూ గణేష్ పుట్టినరోజు వేడుకను పది మందికి ఉపయోగపడే విధంగా స్నేహితులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. రక్తం తయారు చేసే వస్తువు కాదని ఆపదలో ఉన్న వ్య క్తుల ప్రాణాలు కాపాడే ఆప ద్భాంధవుని లాంటిదని పే ర్కొన్నారు. గణేష్ పుట్టినరోజు సంద ర్భంగా నగరంలో చేపట్టే వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా నగరంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజకీయంగా ఏ పదవులు లేనప్పటికీ వేల మంది స్నే హితులను సంపాదించు కోవడం ,తనను నమ్ము కున్న వారి కోసం ఎంతకైనా తెగించి పని చేయడం గణే ష్ తత్వం అన్నారు.



# బీసీల హక్కులకై చారిత్రక ఘట్టం

**-బీసీ సింహగర్జన" డిమాండ్లపై ప్రభుత్వ నిశ్శబ్దం కార్యాచరణకు దిగిన బీసీవై పార్టీ**

**-మాట తప్పిన ప్రభుత్వం, మడమ తిప్పని రామచంద్ర యాదవ్**

**-పూలే-మండల్ భవన్ వేదికగా చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్షకు ఏర్పాట్లు**

**-ప్రభుత్వానికి మార్చి 31 డెడ్‌లైన్ ముగింపు ఇక ప్రత్యక్ష పోరాటమేనన్న బీసీవై పార్టీ**

మంగళగిరి, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీల న్యాయమైన హక్కుల సాధనకై భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్, ముందుగా ప్రకటించిన విధంగా ఏప్రిల్ 11వ తేదీ నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు. "బీసీ సింహగర్జన" సభలో ప్రభుత్వం ముందు ఉంచిన ఐదు కీలక డిమాండ్లపై ఇచ్చిన గడువు ముగిసినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం "పూలే-మండల్ భవన్" వేదికగా "బీసీ ధర్మ దీక్ష" పేరుతో ఈ ఆమరణ నిరాహార దీక్ష జరగనుంది. దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయానికి వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రామచంద్ర యాదవ్ ఈ కఠోర దీక్షకు పూనుకున్నారని పార్టీ పేర్కొంది. బీసీ రక్షణ చట్టం బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" వెంటనే అమలు చేయాలిఅమరావతిలో భూమి రాజధాని అమరావతిలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, ఇతర అవసరాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలన్నారు. సమగ్ర కులగణన రాష్ట్రంలో శాస్త్రీయ ప్రాతిపదికన సమగ్ర కులగణన చేపట్టి, బీసీల కచ్చితమైన జనాభా లెక్కలను తేల్చాలని, 44శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కార్పొరేషన్లకు నిధులు నిర్వీర్యం చేయబడిన బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని, ప్రభుత్వం బీసీల సహనాన్ని పరీక్షించవద్దని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీసీవై పార్టీ హితవు పలికింది. ఈ ధర్మ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు సంఘీభావం తెలిపి, విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది.



# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



నేటి శుభోదయ ) గోకవరం:సకల మానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు తన ప్రాణాన్ని బలిగా అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటామనిబేతస్థ ప్రార్ధన మందిరం రెవ.పాస్టర్ జి.మనోహర్ అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మనోహర్ మాట్లాడుతూ సమస్త మానవాళి రక్షణ కోసం తన ప్రాణాలను సిలువలో అర్పించిన మహనీయుడు యేసు క్రీస్తు అని కొనియాడారు. అనంతరం చర్చ్ లో ప్రార్ధనలు నిర్వహించారు. చర్చి పాస్టర్ రెవ.జి.మనోహర్, ఆత్మీయ తల్లి జి. సుశీల అమ్మ,జి.జోయ్ సి,టి.విమలకుమారి,టి.థామస్, బి. ఎజ్రా,టి.ప్రకాష్‌లు క్రీస్తు సందేశాన్ని, గుడ్ ఫ్రైడే విశిష్టతను భక్తులకు బోధించారు. ఈ కార్యక్రమంలో రంపఎర్రంపాలెం, పెంటపల్లి, గోకవరం సంఘాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీస్తుని కన్నీటితో స్మరించుకున్నారు.




## కోరుకొండ వడ్డీల పేట శ్రీరామాలయం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న, రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు'

**- అన్నసమారాధన కార్యక్రమానికి 1,40,000 రూపాయలు విరాళం**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం కోరుకొండలోని వడ్డీల పేటలోని నూతన రామాలయం, విగ్రహ పున:ప్రతిష్ఠ మహోత్సవాలు గత మూడు రోజులు నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని, శుక్రవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆలయం వరకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ ర్యాలీగా తరలించారు. మహిళలు హారతులు పట్టారు. కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించి, సీతారాముల వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అందరు కలిసికట్టుగా ఉండి, ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కొంతమంది విదేశీయులు, స్వార్థపరులు అన్నదమ్ముల కలిసి ఉంటున్న, మన మధ్య చిచ్చుపెట్టి మన దేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు మనమందరం సమీష్టంగా ఎదుర్కోవాలన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,40,000 రూపాయలు విరాళం ప్రకటించారు. తీన్మార్ డప్పు బృందానికి 15 మందికి 500 రూపాయలు చొప్పున 7,500 రూపాయలు అందించారు. అలాగే గతంలో ఆలయంలో సీతారాములు, లక్ష్మణ్, హనుమాన్ విగ్రహాలకు 1,60,000 రూపాయలు, ఆలయానికి రంగులు వేయించడానికి 2 లక్షలు రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, రాయపాటి సత్యనారాయణ, ఆనం చెల్లరావు, పచ్చారి నరసింహరావు, చింతల కన్నారావు, బత్తిన వీరాంజనేయులు, పలకంశెట్టి శ్రీను, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.









# ఎంఎస్ఎంఈలతో యువతకు ఉపాధి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

పెనుకొండ, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆసక్తి కలిగిన యువత ముందుకొస్తే సబ్సిడీ రుణాలు అందజేసి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు వెన్నుదన్నుగా ఉంటామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలోని కొండంపల్లి గ్రామంలో ఫెర్టిలైజర్స్, పౌల్ట్రీ ఫీడ్ విక్రయ శాలలను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువతతో చిన్న, మధ్యతరహా పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేసి, వారికి వెన్నుదన్నుగా నిలువనుందని మంత్రి సవిత వెల్లడించారు.



**కూటమి రాకతో పంచాయతీలకు పూర్వవైభవం**

వైసీపీ పాలనలో నిధుల లేమితో పంచాయతీల్లో పాలన పడకేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. పాడైపోయిన వీధి బల్బులను సైతం మార్చడానికి కూడా వీలుండేది కాదన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఎందరో వైసీపీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మరెందరో చేసిన అప్పులు తీర్చడానికి కూలీలుగా మారిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఆనాటి జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించారన్నారు. పంచాయతీలను దౌర్జన్యంగా గెలిపించుకోవడంలో ఉన్న శ్రద్ధ నిధులివ్వడంపై లేదని జగన్ నుద్దేశించి విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో పంచాయతీలకు పూర్వవైభవం ప్రారంభమైందన్నారు. కేంద ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు నేరుగా పంచాయతీలకే అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల కాలంలో గ్రామాల్లో గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి చోటుచేసుకుందన్నారు. 2025-26కు సంబంధించి గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి గానూ ప్రతిష్ఠాత్మక అయిదు కేంద్ర ప్రభుత్వ అవార్డులను ఏపీ పంచాయతీరాజ్ శాఖ గెలుచుకుందన్నారు. ఇదీ కూటమి ప్రభుత్వం పాలనకు మచ్చుతునక అని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గన్నవరంలో సి-డాక్ (సి-డాక్ ) కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముమ్మర ప్రయత్నాలు

**-విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి డాక్ ప్రతినిధులతో 3 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించిన యార్లగడ్డ**

**-త్వరలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో చర్చించి సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తానన్న ఎమ్మెల్యే**



విజయవాడ, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత మూడు నెలలుగా ఆయన నిరంతర కృషి చేస్తూ, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేయాలనే దిశగా చర్యలను ముమ్మరం చేశారు. మూడు నెలల క్రితం సి-డాక్ బృందాన్ని స్వయంగా కలిసి గన్నవరానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో ప్రాథమిక చర్చలు జరిపారు. ఇప్పటికే 12 రాష్ట్రాల్లో ఉన్న సి డాక్ , ఆంధ్రప్రదేశ్ లో తన 13 వ కేంద్రాన్ని గన్నవరం లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్ల నిధులను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు గన్నవరానికి వచ్చిన ప్రతినిధి బృందం, స్థానికంగా అందుబాటులో ఉన్న స్థలాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించి, సి-డాక్ కేంద్రం ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి-డాక్ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టు రూపకల్పనపై లోతైన చర్చలు జరిగాయి. గన్నవరంలో హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ), సైబర్ సెక్యూరిటీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశోధనలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా ఐటీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో అత్యున్నత స్థాయి అవకాశాలు కల్పించడంతో పాటు, స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏఐ, వీఎల్ఎస్ఐ వంటి విభాగాల్లో శిక్షణ అందించాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా గన్నవరాన్ని అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే వెంకట్రావు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మరోసారి చర్చించి, సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.

## అమరావతిపై రేణుక చౌదరి వ్యాఖ్యలు సరికాదు

**-సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్**



విజయవాడ ,ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అమరావతిపై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా తెలంగాణ ఎంపీ రేణుక చౌదరి మాట్లాడుతూ అది అమరావతి కాదు కమరావతి అంటూ ఒక సామాజిక వర్గానికి ముడి పెడుతూ మాట్లాడడం సరికాదని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కుల మతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని కులాలవారు అన్ని మతాలవారు శాయశక్తులా పాటుపడుతున్నారని, ఈ దశలో కులాల మధ్య చిచ్చుపెట్టేలా రేణుక చౌదరి మాట్లాడడం దారుణమని ఆయన విమర్శించారు. ఆంధ్రుల రాజధాని అమరావతిని ఒక కులంతో ముడి పెట్టడం వల్ల ప్రాంతాల మధ్య, కులాల మధ్య విద్వేషాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని ఆకుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు కోట్ల ఆంధ్రుల కల అయిన అమరావతిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు రేణుక చౌదరి వంటి సీనియర్ ఎంపీలు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ ఎంపీగా ఉన్న రేణుక చౌదరి ఆంధ్ర ప్రదేశ్ రాజధానిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఆంధ్ర ప్రజలు హర్షించబోరని ఆకుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఇకనైనా ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేయకుండా ఉంటే మంచిదని రేణుక చౌదరికి హితవు పలికారు.

## దళితులపై దాడులు పెరిగాయని బహుజన్ సమాజ్ పార్టీ ఆగ్రహం

**నర్సీపట్నం ఘటనపై తీవ్ర ఖండన**

**బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కాకినాడ జిల్లా, ఏప్రిల్ 3 నేటి శుభోదయ :జగ్గంపేట మండలం జగ్గంపేట లోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పార్టీ నాయకులు దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు మరింత పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అధికారులే దళితులపై దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మూడో వార్డులో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, పండుగ సంబరాల్లో డప్పు కొడుతున్న ఎస్సీ కాలనీకి చెందిన మైలపల్లి దాసును పోలీసులు సమక్షంలోనే సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చెంప చెళ్లుమని కొట్టడం దళితులను అవమానించడమే కాకుండా వారి మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఈ రాష్ట్రంలో పెరుగుతున్నాయని, అధికారంలో ఉన్నామని ఎవరూ ఏమీ చేయలేరనే ధైర్యంతో దళితులను లక్ష్యంగా చేసుకుని నాయకులు, కార్యకర్తలు హింసకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా స్పందిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత నాయకులను వెంటనే పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శు భోదయ):- ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవాలయం శుక్రవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. వేసవి సెలవులు కూడా ప్రారంభం కావడంతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాలయ దర్శనాలను నిలిపివేసి, కేవలం లఘు దర్శనాలకు మాత్రమే అనుమతించారు. మధ్యాహ్నం 2:15 గంటల నుండి తిరిగి అంతరాలయ దర్శనాలను పునరుద్ధరించారు. రద్దీని నియంత్రించే క్రమంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల దర్శన టికెట్ల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసి, సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పించారు. ఆలయ ఈఓ శీనానాయక్ స్వయంగా పర్యవేక్షించారు. వాకీటకీ ద్వారా ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు ఇస్తూ, క్యూ లైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమన్వయం చేశారు. ఆలయ సిబ్బంది, భద్రతా సిబ్బంది రద్దీని క్రమబద్ధీకరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ యంత్రాంగం ఉచితంగా బిస్కెట్లు, మంచినీరు పంపిణీ చేసింది. రానున్న వేసవి రోజులలో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, భక్తుల దాహార్తిని తీర్చడానికి త్వరలోనే మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కృష్ణానదిలో ఆది దంపతుల నదీ విహారం



విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- చైత్ర మాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు -ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి ఆలయం నుండి దేవ దేవీరిలకు పవిత్ర కృష్ణానదిలో- నదీ విహారం నిర్వహించుటకు ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు. వేద మంత్రాలు, మంగళ వాయిధ్యాలు నడుమ స్వామి, అమ్మ వార్లకు నదీ విహారము నిర్వహించటకు మల్లేశ్వర స్వామి ఆలయం నుండి బయలుదేరిన బృందం మహామండపం వద్ద నుండి కూచిపూడి నృత్య కళాకారులు, సంప్రదాయ తప్పెట్లు, కోలాటం, భజన సంకీర్తన లతో కోలాహలంగా దుర్గా స్నానఘాట్ చేరారు. పుష్పాలంకరణ చేసిన ఫంటు పై స్వామి, అమ్మవార్లను అధిరోహింపజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పవిత్ర కృష్ణానదిలో నదీ విహారం ప్రారంభం కాగా కళ్యాణోత్సవ ఆది దంపతులను కృష్ణా నదిలో త్రిలోకములకు గుర్తుగా మూడుసార్లు ప్రదక్షిణ చేయించి విహరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి. కె. శీనానాయక్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానాచార్య వి.శివ ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాసశర్మ, దేవస్థానం కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీమతి ఎల్. రమ, తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



జయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో విజయవాడకు చెందిన గొట్టిపాటి పూర్ణచంద్రరావు ప్రమీల రాణి, 60వ పెళ్లిరోజు సందర్భంగా 1,00,116/- రూపాయలను ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ కి విరాళముగా అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## వీధి కుక్కల సమస్యల నియంత్రణకు
# వార్డు లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశం




విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- వీధి కుక్కల సమస్యల నియంత్రణకు వార్డు లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశాని విజయవాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి. హరీష్ నిర్వహించారు. ఈ సమావేశంలో వీధి కుక్కల సమస్యలను శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన వార్డ్ లెవెల్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం దృశ్య వీధి కుక్కల కోసం ఏర్పాటుచేసిన డాగ్ ఫీడింగ్ జోన్లలో జంతువుల దాహం తీర్చేందుకు ప్రత్యేకంగా నీరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డు కమిటీ సభ్యులందరూ వారానికి ఒక్కసారైనా సమావేశం నిర్వహించుకుని ఆ వార్డు లోని వీధి కుక్కల సమస్యలపై సమీక్షించాలని అన్నారు.

# మొక్కల సంరక్షణ, కాలుష్య నివారణ పై చర్యలు



విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- మొక్కల సంరక్షణ, కాలుష్య నివారణ పై విజయవాడ నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని స్పెషల్ ఆఫీసర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఆదివారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర తో కృష్ణలంక ఫైర్ స్టేషన్ వద్ద గల బందర్ కెనాల్ బండ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బందర్ కెనాల్ బండ్‌పై నాటిన మొక్కలకు స్ప్రింక్లర్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న నీటి సరఫరాను వారు సమీక్షించారు. మొక్కల సంరక్షణ, పచ్చదన విస్తరణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అలాగే నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరపాలక సంస్థ అమలు చేస్తున్న చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా రహదారులపై కాలుష్య నియంత్రణ కోసం వినియోగిస్తున్న ప్రత్యేక (మిస్ట్) వాహనాల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించి, మరింత సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి .సత్యకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్ పై అవగాహన సదస్సుకు రండి

### ప్రజాదర్బారులో గద్దె పిలుపు




విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలియజేస్తూ, బడ్జెట్టుపై శనివారం తమ కార్యాలయంలో జరగనున్న అవగాహన సదస్సుకు అందరూ హాజరవ్వాలని ఆయన కోరారు. పటమట అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె హజరై ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిప్రతాలను తీసుకున్నారు. వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులకు సూచించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శనివారంనాడు బడ్జెట్టుపై అధికారులు, నాయకులు అవగాహన కల్పిస్తారని, అందరూ హాజరై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రజాదర్బార్‌ను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని చెప్పారు. వివిధ డివిజన్లల్లోని ప్రజలు పెద్దఎత్తున వచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తున్నారని, తమ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు వాటిని తెలుసుకొని, పరిష్కరిస్తున్నారని చెప్పారు. అధికంగా టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, పెన్షన్లు ఇప్పించమని కోరుతున్నారని చెప్పారు. ఇవన్నీప్రభుత్వం సంబంధిత స్కీములు ప్రకటించిన తర్వాత ఇవ్వడం వీలవుతుందని వారికి చెబుతున్నామని, ఇతర సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను పరిష్కరించే శక్తిని ఆ దేవుడు తమ కూటమి ప్రభుత్వానికి ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె కోరారు. శనివారం నాడు కార్యాలయంలో బడ్జెట్ పై అవగాహన సదస్సుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గని బడ్జెట్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్న ప్రజలు

### 9వ డివిజన్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 3 (నేటి శుభోదయ):- అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడికి రాష్ట్రంలోని ప్రజలు జేజేలు పలుకుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు లోని 9వ డివిజన్ పటమటలంక లైబ్రరీ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ అమరావతి ఆంధ్రుల రాజధాని అని అత్యున్నతమైన పార్లమెంట్‌లో ఆమోదం పొందిందన్నారు. పార్లమెంట్‌లో ఈ బిల్లునకు ఒక్క వైఎస్సార్‌సీపీ తప్ప దేశంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు మద్దతు తెలిపి ఏకగ్రీవంగా బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించాయని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఈ బిల్లుకు మద్దతు తెలియజేయలేదని చెప్పారు. మనిషికి తల ఎంత అవసరమో రాష్ట్రానికి రాజధాని అంతే అవసరమని, అలాంటి ముఖ్యమైన రాజధాని రాష్ట్రానికి అవసరం లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. అమరావతి పేరు వద్దని 'మావిగన్' అనే పేరు పెట్టాలని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారంటే ఆయన మానసిక స్థితి గురించి తెలుసుకొని ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రానికి చెందిన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాష్ట్రానికి రాజధాని అవసరం లేదనే విధంగా మాట్లాడం సరికాదన్నారు. తలలేని వ్యక్తి రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాలు పాటు పాలించడం వల్లనే వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ 30 సంవత్సరాలు వెనుక్కు వెళ్ళిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శక్తిని అంతటినీ కూడదీసుకుని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. పార్లమెంట్‌లో అమరావతిని రాజధానిగా ప్రకటించే బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారని ఎమ్మెల్యే గద్దె అన్నారు. ఈకార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, యలమంచలి దేవేంద్ర, చెన్నుపాటి కాంతిశ్రీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, చిలకలపూడి లక్ష్మణ్, అన్నాబత్తుల బాబి, శ్రీదేవి, రాధారపు యల్లబాబు, చిలకలపూడి రాజు, గోపి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ నీ మాజీమంత్రి
# కొడాలి నానితో కలిసి సందర్శించిన

### నాగపూర్ (సౌత్) బిజెపి ఎమ్మెల్యే మోహన్ మాతే



విజయవాడ,ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విజయవాడలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనాన్ని (సామాజిక న్యాయ మహాశిల్పం) మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొడాలి నాని,నాగపూర్ సౌత్ బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మాతే కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు.స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన 206 అడుగుల ఈ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహమని, దీనిని చూడటం గర్వకారణమని మోహన్ మాతే పేర్కొన్నారు.స్మృతి వనంలోని ఎక్స్‌పీరియన్స్ సెంటర్,కన్వెన్షన్ సెంటర్ మరియు అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియజేసే ప్రదర్శనలను వారు ఆసక్తిగా తిలకించారు. ఇంత గొప్ప కట్టడాన్ని నిర్మించిన



విధానాన్ని వారు అభినందించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దారని,ఇది కేవలం విగ్రహం మాత్రమే కాకుండా ఒక గొప్ప పర్యాటక మరియు విజ్ఞాన కేంద్రంగా మారిందని నేతలు అభిప్రాయపడ్డారు.

## వెలుగులో జరిగిన కోటికి పైగా
# అవినీతిపై ఉన్నత అధికారులు మౌనం సీపీఎం




చింతూరు డివిజన్ నేటి శుభోదయ:భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చింతూరు మండల కమిటీ సమావేశంలో అధ్యక్షత సీసం సురేష్ వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ చింతూరు మండలంలో వెలుగులో కోటికి పైగా అవినీతి జరిగినా అనేక దఫాలుగా గ్రూప్ సభ్యులు ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేసిన అధికారులు మౌనం వహిస్తున్నారు. గతంలో ఉన్న వెలుగు అధికారులు ఆధ్వర్యంలో అవినీతి జరిగింది. కోటికి పైగా అవినీతి జరిగింది గ్రూప్ సభ్యులు అమాయకులు బలైపోతున్నారు. కొత్తగా అప్పు తీసుకుందామంటే మీ పేరు మీద లోన్ తీసుకున్నారు కాబట్టి మీకు కొత్తగా అప్పు రాదని అధికారులు చెబుతున్న దానివలన గ్రూప్ సభ్యులు హార్దిక ఇబ్బందుల్లో తున్నారు. అవినీతి జరిగిందని కంప్లైంట్ పెట్టగా సర్ఫ్ నుండి వచ్చిన కమిటీ కూడా కోటికి పైగా వెలుగులో అవినీతి జరిగిందని రిపోర్టు ఇచ్చినా కూడా. జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ పి ఓ. మౌనం వహిస్తున్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే గ్రూప్ సభ్యులందరికీ కూడా ఐక్యం చేసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మొట్టం రాజయ్య. పోడియం లక్ష్మణ్. మాజీ జెడ్పిటిసి ముర్రం రంగమ్మ. పార్టీ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. చింత రాంబాబు. కారం నగేష్. సవలం కన్నయ్య. సోడి దుర్గారావు. తదితరులు పాల్గొన్నారు

# చింతూరు ఎస్సైగా బాధ్యత స్వీకరించిన సంతోష్ కుమార్



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా చింతూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ గా ఏం సంతోష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వరరామచంద్రపురం మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ చింతూరు కు బదిలీ పై వచ్చారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఎస్సై రమేష్ రంపచోడవరం బదిలీ పై వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించారు ప్రజలు అందరూ సహకరించాలని అలాగే యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# అమరావతికి చట్టబద్ధత హర్షణీయం

### -అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



ముదినేపల్లి, ఏప్రిల్ 3 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఆమోదం తెలపడంపై అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి హర్షం వ్యక్తం చేశారు. ముదినేపల్లిలో ఆమె మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ , కూటమి నేతల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. అమరావతి రైతుల త్యాగాలు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నేడు నెరవేరాయని పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్యవైశ్యుల్లో ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం

### -ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు.



కృష్ణాజిల్లా, నేటి శుభోదయ;రాష్ట్రంలో ఉన్న పేద,మధ్యతరగతి ఆర్యవైశ్యుల గడపకు ఐ వి ఎఫ్ సేవా కార్యక్రమాలు ద్వారా ముందుకు. సాగాలని రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్రంలో పేద,మధ్యతరగతి ఆర్యవైశ్యులకు అవకాశం ఉన్నంతవరకు అండగా ఉండి,ఐక్యత దిశగా ముందుకు వెళ్లాలని ఐవి ఎఫ్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.అదే సభలో ఒక్కో జిల్లాకు 50 వేలు నుంచి లక్ష రూపాయలు వరకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు తన సొంత ఖర్చుతో నిర్వహిస్తానని అర్హులైన వారికి నిత్యవసర సరుకులు కిట్లు,కుట్టు మిషన్లు, గ్రైండర్లు,మెరిట్ స్టూడెంట్స్ కి లాప్ టాప్ లు,మహిళా మాతలకు చీరెలు వంటి వాటిని అందజేస్తామని స్పష్టం చేశారు.అందర్నీ సమన్వయం చేసుకుని అన్ని జిల్లాలు అధ్యక్షులు ఐ వి ఎఫ్ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని సందేశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనా హనుమాన్ బాబు అధ్యక్షులు ఐవిఫ్ రాష్ట్ర సేవా దళ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు హెలీప్యాడ్ ను
# పరిశీలించిన తెలుగుదేశం నాయకులు



యాడికి ఏప్రిల్ 03 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక మండల కేంద్రమైన యాడికి నందు సోమవారం జరగబోవు జలధార కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్న సందర్భంగా మార్కెట్ యార్డులో నిర్వహించే బహిరంగ సభకు స్థల పరిశీలన, అలాగే హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించిన తాడిపత్రి శాసనసభ్యులు జే.సీ. అస్మిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, మరియు జిల్లా అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎం.పీ.పీ. వేలూరు రంగయ్య, పరిమి చరణ్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, విశ్వనాథ్, మండల అధికారులు పాల్గొన్నారు.

# 6వ తేదీ చంద్రబాబు నాయుడు యాడికి మండలంలో పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జెసి అస్మిత రెడ్డి , ప్రభుత్వ అధికారులు



యాడికి ఏప్రిల్ 03 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ: తెలుగు దినపత్రిక :మండల కేంద్రంలో జలధార కార్యక్రమానికి ఈనెల 6వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేయనున్నట్లు మండల తెలుగుదేశం నాయకులు తెలిపారు. సోమవారం యాడికి మండల కేంద్రంలోని వేములపాడు రోడ్డులో గల మార్కెట్ యార్డ్ లో జరుగు బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. సీఎం హాజరయ్యే ఈ కార్యక్రమానికి ముందస్తు చర్యలుగా హెలిప్యాడ్ పరిశీలన, జలధార కార్యక్రమాలకు ఏ ఏ ప్రాంతాలు అనవుగా ఉంటాయో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ , జిల్లా ఎస్పీ జగదీష్, తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, సీఐ ఆర్ శ్రీనివాసులు, ఆర్డీవో తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు,మాజీ ఎంపీపీ రంగయ్య,చరణ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పులిచెర్ల వైసిపి బూత్ ఏజెంట్ల నియామకం



పులిచెర్ల, ఏప్రిల్ 3,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలోని 38 పోలింగ్ కేంద్రాలకు వైసిపి పోలింగ్ ఏజెంట్లను నియమించినట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ రమేష్ రెడ్డి తెలిపారు. కల్లూరులో శుక్రవారం ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి. వైసిపి మండల అధ్యక్షులు నాదముని రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పోలింగ్ కేంద్రాల ఏజెంట్లు ఎన్నిక సమావేశం నిర్వహించి ఏజెంట్లు ను నియమించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత గూటికి కల్లూరు మాజీ సర్పంచ్ షకూర్



పులిచెర్ల, ఏప్రిల్ 3,(నేటి శుభోదయ) :తిరుపతిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ మాజీ సర్పంచ్ షకూర్ తన అనుచరులతో వైసిపి పార్టీలో చేరారు. ఐదు సంవత్సరాల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా షకూర్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు కూటమి పాలన వచ్చిన తర్వాత రాజకీయ పరిస్థితుల్లో నేపథ్యంలో సర్పంచ్ టిడిపిలో చేరారు . పులిచెర్ల ఎంపిపి



సురేంద్రనాథ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి రాజకీయంగా పావులు కలిపి తిరిగి వైసీపీలో ఎమ్మెల్యే సమక్షంలో చేర్పించారు. మాజీ సర్పంచ్ తన అనుచరులతో వైసిపి పార్టీలో చేరగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నిరంజన్ రెడ్డి, అలీ భాయ్, హేమసుందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో కేటాయించే ప్రతి రూపాయిని ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలనే దానిపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి

**- బడ్జెట్ అనేది సామాన్య ప్రజలకు, అధికారులకు అర్థమయ్యే సరళమైన భాషలో ఉండాలి**

**- రాష్ట్రానికి ఆదాయం తక్కువున్నా అభివృద్ధి, సంక్షేమంలో ఎలాంటి కాంప్రమైజ్ కాలేదు**

**- ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులపై దృష్టి సారించి వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయడమే లక్ష్యం**

**గత ప్రభుత్వం దాదాపు 90 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిలిపేయగా.. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు మళ్లీ 85 పథకాలను పునరుద్ధరించాం**

**- ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి, రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి తోడ్పడాలి**

**- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు**

అనంతపురం, నేటి శుభోదయ ::: బడ్జెట్‌లో కేటాయించే ప్రతి రూపాయిని ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలనే దానిపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని, ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్ ను వివరణాత్మకంగా రూపొందించాలని రాష్ట్ర ఆర్థిక అండ్ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం "బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం" నిర్వహించగా, కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడ్జెట్ రూపకల్పన మరియు దాని అమలులో పారదర్శకత కోసం ఈ "బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్" అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. గత 30 ఏళ్ల రాజకీయాల్లో బడ్జెట్ తయారీ విధానంలో వచ్చిన మార్పులను ప్రస్తావించారు. బడ్జెట్ అనేది సామాన్య ప్రజలకు, అధికారులకు అర్థమయ్యే సరళమైన భాషలో ఉండాలని, అది కేవలం అంకెల గారడీగా ఉండకూడదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు 58 శాతం జనాభా వచ్చినప్పటికీ, ఆదాయం మాత్రం 45-46 శాతం మాత్రమే దక్కిందన్నారు. ప్రధాన ఆదాయ వనరు అయిన హైదరాబాద్ వంటి నగరం పక్కకు వెళ్లడం వల్ల ఇండస్ట్రీ మరియు సర్వీస్ సెక్టార్లు తగ్గి, వ్యవసాయ రంగంపై భారం పెరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దాదాపు 90 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిలిపివేయడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, ఇప్పుడు మళ్లీ 85 పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. బడ్జెట్‌లో కేటాయించే ప్రతి రూపాయిని ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలనే దానిపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగా అన్ని ప్రాజెక్టులకు కొద్దికొద్దిగా నిధులు కేటాయించడం కాకుండా, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులపై దృష్టి సారించి వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయడమే లక్ష్యమని చెప్పారు. గత బడ్జెట్‌లో హంద్రీ-నీవా కాలువ పనులను 100 రోజుల్లో పూర్తి చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించగలిగామని, అదే స్ఫూర్తితో వెలిగొండ వంటి మేజర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రజలు ఇప్పుడు కేవలం శంకుస్థాపనలు చూసి సంతోషపడటం లేదని, పని పూర్తయి ఫలితం అందినప్పుడే సంతృప్తి చెందుతున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి, రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత, ఉమ్మడి రాష్ట్రానికి ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న హైదరాబాద్ నగరం తెలంగాణకు వెళ్లడం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆదాయం గణనీయంగా తగ్గిందని, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు 58 శాతం జనాభా వచ్చినప్పటికీ, ఆదాయ వనరులు మాత్రం కేవలం 42 శాతం మాత్రమే లభించాయని, ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. విభజన సమయంలో 24 శాతంగా ఉన్న వ్యవసాయ రంగం వాటా, ప్రస్తుతం 31 శాతానికి పెరిగిందని, వ్యవసాయం వల్ల సంపద పెరిగినప్పటికీ, అది పన్ను మినహాయింపు రంగం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి అది నేరుగా తోడ్పడటం లేదన్నారు. పరిశ్రమల రంగం వాటా సుమారు 25 శాతంగా ఉందని, సేవా రంగంలో ఐటి, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి రంగాలు ఉంటాయని, ఈ రంగం అభివృద్ధి చెందితేనే మల్టిప్లయర్ ఎఫెక్ట్ ద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, గత రెండేళ్లలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఈ రంగం వాటా 42 శాతం నుండి 43 కి పెరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అవగాహన చేసుకోవడం ద్వారా, వనరుల వినియోగం మరియు అభివృద్ధి ప్రణాళికలను మెరుగ్గా రూపొందించవచ్చని పేర్కొన్నారు. బడ్జెట్ అనేది కేవలం రాజధానిలో రూపొందించేది కాదని, క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఈ ప్రక్రియను చేపట్టామన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలు ఎలా పంపాలో, శాఖల్లో ఏం జరుగుతుందో అందరికీ అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ నిధులు మన సొంత డబ్బు లాంటివని, వాటిని పాలు, నీళ్లు, ఇల్లు వంటి వ్యక్తిగత ఖర్చుల మాదిరిగానే ఎంతో బాధ్యతగా మరియు సమర్థవంతంగా ఖర్చు చేయాలని సూచించారు. పెట్టిన ప్రతి రూపాయికి తగిన ప్రయోజనం ప్రజలకు కళ్ళముందు కనిపించాలని, సంప్రదాయ పద్ధతుల నుండి మారి రిజల్ట్ ఓరియంటెడ్ గా పని చేయాలన్నారు. గతంలో ఆగిపోయిన సుమారు 85 కేంద్ర పథకాలను తిరిగి ప్రారంభించామని, నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఢిల్లీలో ఒక ఐఏఎస్ అధికారి మరియు నలుగురు నిపుణులతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామని, వీరు కేంద్రం నుండి రావాల్సిన ప్రతి రూపాయిని వదలకుండా ఫాలో-అప్ చేస్తారన్నారు. తమిళనాడు రాష్ట్రం కేంద్ర నిధులను చాలా సమర్థవంతంగా వాడుకుంటోందని, మనం కూడా అదే పద్ధతిలో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 50 ఏళ్ల కాలపరిమితి గల వడ్డీ లేని రుణాలను ( ఎస్ ఏ ఎస్ సి ఐ ) గరిష్టంగా వినియోగించుకోవాలని నిర్ణయించారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి గొప్ప అవకాశమని వివరించారు. ఉద్యోగులు కేవలం జీతం కోసం కాకుండా, తమ 20-30 ఏళ్ల అనుభవంతో వినూత్న ఆలోచనలు చేయాలని కోరారు. పారదర్శకతను పెంచడం ద్వారా బడ్జెట్‌ను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోతే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశామని, డ్యామ్ పరిస్థితిని స్టడీ చేస్తే గేట్లు పనికిరావు అని అర్థమైందని, ఒక్క సీజన్‌లోనే ఎంతో ఎఫెక్టివ్‌గా ప్లాన్ చేసుకున్నామని, మూడే మూడు నెలల్లో గేట్లు తీయడం, కొత్తవి పెట్టడం 50 శాతం అయిపోయిందని, మిగతా 50 శాతం కూడా పూర్తవుతుందని, ప్రణాళిక ఉంది కాబట్టే టెండర్లు పిలవడం, డబ్బులు శాంక్షన్ కావడం, వర్క్ ఎగ్జిక్యూట్ అవ్వడం.. అన్నీ మూడు నెలల్లో జరిగాయని, సీఎం చంద్రబాబు నాయుడు ఆ సపోర్ట్ మాకు ఇస్తున్నారు, రైతుల విషయంలో 'గో ఆల్ అవుట్' అనే సపోర్ట్ ఉంది కాబట్టే చేయగలిగాం. మీరు కూడా ఆ కమిట్‌మెంట్‌ను స్ఫూర్తిగా తీసుకుంటే, ఈ జిల్లా చరిత్రను రాష్ట్రంలో మనం ఎలా మారుస్తున్నామో, ఇక్కడి పరిస్థితులను కూడా మార్చగలరన్నారు.రాయలసీమలో హార్టికల్చర్ హబ్ (హార్టికల్చర్ హబ్ ) ప్లాన్ చేశామని, అది ఇప్పుడు రియాలిటీ అవుతోందని, బడ్జెట్ పెట్టిన మూడవ రోజే తాను ఢిల్లీకి వెళ్ళానని, అప్పుల కోసం కాదు, డెవలప్‌మెంట్ కోసం వెళ్ళానన్నారు. రాయలసీమలో ఉన్న 80 శాతం ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఫండింగ్ పొందుతున్నామని, దాంతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్లు, కోల్డ్ స్టోరేజీలు ప్లాన్ చేస్తున్నామని, ప్రైవేట్ కంపెనీలను కూడా తీసుకువస్తున్నామన్నారు.రాయలసీమ జిల్లాల్లో హార్టికల్చర్ హబ్ మీద సుమారు 30 నుండి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నామని, ఇది ఒక ఎకనామిక్ చైన్ రియాక్షన్ కాబోతోందన్నారు. ఉత్తరాంధ్రలో విశాఖ ఎకనామిక్ రీజియన్, తిరుపతి, అమరావతి ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేశామని, ఎకానమీని డ్రైవ్ చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి అమరావతిని రాజధానిగా నిర్మిస్తున్నామని, రాజధాని అంటే కేవలం అమరావతికి సంబంధించింది కాదని, అనంతపురంలో ఉన్న కుర్రాడికి, శ్రీకాకుళంలో ఉన్న కుర్రాడికి అక్కడ ఉద్యోగ అవకాశాలు లభించాలని, మనకు ఒక ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్ కావాలన్నారు. ఇవాళ హైదరాబాద్ ఒక్కటే లక్ష కోట్లకు పైగా ఆదాయాన్ని ఇస్తోందని, తెలంగాణా ఆదాయంలో 78 శాతం హైదరాబాద్ నుండే వస్తోందని, మనం కొత్త ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను క్రియేట్ చేయాలన్నారు. ప్రభుత్వం చెప్పే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లో అనేక ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, జీతాలు మరియు పెన్షన్లను సక్రమంగా అందిస్తోందన్నారు. ఈ ఏడాది సంక్షేమం కోసం 2,537 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇందులో ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీశక్తి మరియు ఆటో డ్రైవర్ల సేవల వంటి పథకాలు ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధి పనుల కోసం దాదాపు 6,003 కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. తుంగభద్ర డ్యామ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే సీజన్‌లో 33 గేట్లను మార్చడం ఒక అద్భుతమన్నారు. 1958లో ఏర్పాటు చేసిన ఈ గేట్లు 60 ఏళ్లకు పైగా సేవలు అందించాయని, అవి పూర్తిగా తుప్పు పట్టిపోయిన స్థితిలో ఉన్నాయని, గుజరాత్‌కు చెందిన ఒక ప్రముఖ సంస్థ ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుగా నిధులు విడుదల చేయగా, తర్వాత కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో వీటిని సర్దుబాటు చేస్తుందని వివరించారు. మొత్తానికి, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ జిల్లాలకు మేలు చేసే ప్రాజెక్టులను నిర్మించారని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లా అభివృద్ధి కోసం దాదాపు 6,000 కోట్లు ఖర్చు చేయబోతున్నామని, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌ల కింద 2,537 కోట్లు కేటాయించామని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో మొత్తం 8,545 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్ ( ఐసిడిఎస్ ) మరియు విద్యా, ఆరోగ్య రంగాల్లో జిల్లా వెనుకబడి ఉందని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. సామాజికంగా, ఆర్థికంగా జిల్లాను టాప్ లో నిలబెట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు. రాయలసీమ హార్టికల్చర్ ప్రాజెక్ట్ ద్వారా ద్వారా సుమారు 30,000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, మరో 70,000 కోట్లు ప్రైవేట్ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులందరూ ఒక జట్టుగా పని చేసి, నిధులను క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందేలా చూడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం గురించి నియోజకవర్గాల్లో కూడా సమావేశంలో నిర్వహించాలన్నారు. బడ్జెట్ పై అందరికీ అవగాహన కల్పించాలని కోరారు.ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానంగా నాలుగు వనరుల ద్వారా ఆదాయం లభిస్తుందని, ఎక్సైజ్ సుంకం, జిఎస్టి ( జీఎస్టీ ), మైనింగ్, రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్ర సొంత ఆదాయంలో దాదాపు 99 శాతం కేవలం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మరియు పెన్షన్లకే సరిపోతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై దృష్టి పెడుతోందన్నారు. ప్రతి రూపాయిని ప్రజలకు ఉపయోగపడేలా, ఫలితాల ఆధారితంగా ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రొఫైల్ గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లా ప్రొఫైల్ గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 50 శాఖల వారిగా కేటాయించిన బడ్జెట్ వివరాలను, సూపర్ సిక్స్ కు కేటాయించిన బడ్జెట్ ను వివరించారు. ఆయా శాఖలు కేటాయించిన బడ్జెట్ ను 100 శాతం చేరుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఎస్డీసి ఆనంద్, డిపిఓ నాగరాజునాయుడు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ట్రెజరీ డిడి రమణయ్య, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, చేనేత జౌళి శాఖ ఎడి వరప్రసాద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# డిజిటల్ బంధాలు ప్రేమ ముసుగులో నయవంచనలు!

**సోషల్ మీడియా ప్రేమలు బలి పీఠంపై ప్రాణాలు !**

**ప్రేమ పేరిట పెళ్లిళ్లుడ తర్వాత మోసాలు, హింస, హత్యలుడ**

**ఇటీవల వరుస ఘటనలు సమాజానికి మోగిస్తున్న ప్రమాద ఘంటికలు!**

అనంతపురం ఏప్రిల్ 3 :అరచేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్ లోకాన్నంతటినీ మన కళ్లముందుకు తెస్తోంది. కానీ, అదే ఫోన్లో మొదలవుతున్న కొన్ని పరిచయాలు మనుషుల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. ఒకప్పుడు బంధాలు కుటుంబాల పర్యవేక్షణలో, నైతిక విలువల మధ్య ఏర్పడేవి. కానీ ఇప్పుడు 'క్లిక్' చేస్తే పరిచయం.. 'లైక్' కొడితే ప్రేమ.. అన్నట్లుగా బంధాల తీరు మారిపోయింది.

ఈ డిజిటల్ వేగం వెనుక ఒక భయంకరమైన నిజం దాగి ఉంది. అందమైన మాటలు, ఆకర్షణీయమైన ఫోటోలతో కూడిన ప్రొఫైళ్ల వెనుక క్రూరమైన మనస్తత్వాలు పొంచి ఉన్నాయి. ప్రేమ అనే ముసుగు వేసుకుని ఉన్మాదులు వేట సాగిస్తున్నారు. తెలియని వ్యక్తిని గుడ్డిగా నమ్మడం వల్ల, ఆ నమ్మకమే ప్రాణాల మీదకు తెచ్చే ముప్పుగా మారుతోంది.

## వరుస ఘటనలు.. మోగిస్తున్న ప్రమాద ఘంటికలు

ఇటీవల చోటుచేసుకున్న కొన్ని దారుణ సంఘటనలు చూస్తుంటే ఆన్‌లైన్ బంధాల పట్ల యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో అర్థమవుతోంది.

## కరీంనగర్ వైష్ణవి ఉదంతం:

ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తిని నమ్మి ప్రేమించి పెళ్లి చేసుకున్న వైష్ణవి, వివాహం తర్వాత తన భర్త , అతని తరుపు వాళ్ళ నిజస్వరూపాన్ని చూసి నివ్వెరపోయింది. ప్రేమను కాస్తా కట్న దాహంగా మార్చుకున్న ఆ కిరాతకుడు, అదనపు కట్నం కోసం ఆమెను వేధించి చివరికి ప్రాణాలు తీశాడు. ఇది కేవలం హత్య కాదు, ఒక అమాయకపు అమ్మాయిని నమ్మించి వంచించిన దారుణం..

## విశాఖలో మౌనిక హత్య:

డేటింగ్ యాప్ ద్వారా ఒక వివాహితుడితో పరిచయం పెంచుకున్న మౌనిక, ఆ పరిచయమే తన మరణానికి దారితీస్తుందని ఊహించలేదు.ఆమెను నమ్మించి పిలిపించి అత్యంత క్రూరంగా అంతమొందించడం అనైతిక సంబంధాలు ఎంత దారుణంగా ఉంటాయో తెలియచేస్తూ డిజిటల్ పరిచయాలలోని భయానక కోణాన్ని చూపిస్తోంది.

## మియాపూర్ ఇషికా యాదవ్ ఆత్మహత్య:

ఐదేళ్ల పాటు ఫేస్‌బుక్‌లో ప్రేమించుకుని, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇషికా యాదవ్ కథ విషాదాంతమైంది. పెళ్లయిన కేవలం 50 రోజులకే కట్న పిశాచి ఆమెను బలితీసుకుంది. భర్త నీరజ్ బన్సాల్ పెట్టిన శారీరక, మానసిక వేధింపులు భరించలేక ఆ యువతి ఫ్యాన్‌కు వేలాడింది.



## డిజిటల్ ప్రేమ: ఎక్కడ తప్పు జరుగుతోంది

## ఫోటో చూసి మోసం :

సోషల్ మీడియాలో కనిపించే అందమైన ఫోటోలు, మంచి మాటలు చూసి నమ్మేస్తున్నాం. కానీ, ఆ ముసుగు వెనుక ఉన్న 'మృగాన్ని' గుర్తించలేకపోతున్నాం.

## చాటింగ్ వెనక చీటింగ్:

కొద్దిరోజుల పరిచయం, ఫోన్ కాల్స్ మాత్రమే జీవితం అనుకోవడం పెద్ద తప్పు. ఆ క్షణిక ఆకర్షణే ప్రాణాల మీదకు తెస్తోంది.

## కన్నవారిని కాదని..:

కొత్తగా పరిచయమైన వారి కోసం కన్నవారిని దూరం చేసుకుంటున్నాం. మోసపోయామని తెలిసేసరికి, బాధ చెప్పుకోవడానికి కూడా ఎవరూ మిగలడం లేదు.



## జీవితం మీది.. జాగ్రత్తగా ఉండాల్సింది మీరే !

## గుడ్డిగా నమ్మకండి:

ముఖం చూడని వ్యక్తులకు ఫోటోలు, పర్సనల్ విషయాలు పంపకండి. ఆన్‌లైన్ లో కనిపించేదంతా నిజం కాదు.

## డబ్బు అడిగితే అది ప్రేమ కాదు:

ప్రేమ పేరుతో డబ్బు గానీ, నగలు గానీ అడుగుతున్నారంటే.. వారు మిమ్మల్ని ప్రేమిస్తున్నట్లు కాదు, వాడుకుంటున్నట్లు లెక్క. అక్కడే దూరంగా జరగండి.

## అమ్మానాన్నలకు చెప్పండి:

ఏదైనా కొత్త పరిచయం ఏర్పడినప్పుడు ఇంట్లో చెప్పడానికి భయపడకండి. మీ అమ్మానాన్నల కంటే మీ క్షేమాన్ని కోరుకునే వారు ఎవరూ ఉండరు. పెద్దలకు తెలిస్తేనే మనకు రక్షణ.

## మేల్కొందాం.. ప్రాణాలను కాపాడుకుందాం!

సాంకేతికత మనుషులను కలపాలి కానీ, ప్రాణాలను తీయకూడదు. సోషల్ మీడియా ప్రపంచం చూడటానికి రంగులమయంగా ఉన్నా, దాని వెనుక ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. "పరిచయం ఒక్కటే ప్రామాణికం కాదు.. నమ్మకం కంటే ముందు జాగ్రత్త ముఖ్యం." ఒక్క క్షణం ఆలోచన, చిన్నపాటి అప్రమత్తత మన జీవితాలను కాపాడుతాయి. ప్రాణం పోయాక కన్నీరు కార్చడం కంటే, ప్రాణం ఉండగానే మేల్కొనడం ఉత్తమం. ప్రేమ పేరిట జరుగుతున్న ఈ వికృత క్రీడకు యువత స్వస్తి పలకాలి. అందమైన భవిష్యత్తును అపరిచితుల చేతుల్లో పెట్టకండి. మీ ప్రాణం మీ కుటుంబానికి వెలకట్టలేనిది.. దాన్ని డిజిటల్ మాయలో బలి చేయకండి!

జి. అజయ్ కుమార్

# గుడ్ ఫ్రైడే సందర్భంగా మజ్జిగ పంపిణీ




మల్కాజిగిరి, ఏప్రిల్ 3:మల్కాజిగిరి చౌరస్తాలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఫ్రాన్సిస్, బెండేక్, డిసిల్వ, ఆంటోనీ, బబ్బి, మూర్తి, హరిక్, హరి, భరత్ కుమార్ తదితర క్రైస్తవ సహోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు

# వికారాబాద్‌లో ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర



వికారాబాద్ 03ఏప్రిల్ :వికారాబాద్ పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అలంపల్లి వీర హనుమాన్ మందిర్ నుంచి ప్రారంభమైన ఈ మహోత్సవ శోభాయాత్ర బీజేఆర్ చౌరస్తా వద్ద ఉన్న పెద్ద హనుమాన్ మందిర్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. హనుమాన్ ఉత్సవ సమితి (గంగవరం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి నామస్మరణతో పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు.



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో వీధులను మార్మోగించారు. సంప్రదాయ వాద్యాలు, భక్తి గీతాలు, కీర్తనలు మధ్య స్వామివారి చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహించారు. యువత, పెద్దలు, మహిళలు, పిల్లలు అనే తేడా లేకుండా హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, అనిల్, జైపాల్, జగదీష్, రాజేందర్ తదితరులు పాల్గొని శోభాయాత్ర విజయవంతం కావడానికి కృషి చేశారు. భక్తులందరూ స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని భక్తి పరవశంలో ముగించారు.

# మేడ్చల్‌మల్కాజిగిరి కాంగ్రెస్‌లో కొత్త బృందం

## నియామకాలతో ఉత్సాహం, నాయకుల సత్కారం



శామీర్ పేట, ఏప్రిల్ 3:మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు చేపట్టడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లా ఉపాధ్యక్షుడిగా వేముల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణ రెడ్డి, ఏనుగు జిలేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఉదండపురం సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా నియమితులైన నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి కూడా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపెట్ శ్రీనివాస్, తుంగతుర్తి రవి, బొమ్మక్ శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రామస్వామి ముదిరాజ్, అలియా బాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, శివ శంకర్, బత్తుల రాజు గౌడ్, బద్రి హేమంత్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో పంట మార్పిడి పై రైతు ప్రతినిధులతో సదస్సు

## పంట మార్పిడే ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తికి పునాది

### రైతుల అభిప్రాయాలకి అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి

### :ఉప కులపతి అల్దాస్ జానయ్య.



రాజేంద్రనగర్,ఏప్రిల్03:పంటమార్పిడి ప్రాముఖ్యతని దృష్టిలో ఉంచుకొని రైతు సంఘాల ప్రతినిధులు,అభ్యుదయ రైతులు,శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 04న విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.ప్రస్తుతం వ్యవసాయంలో వస్తున్న మార్పులని దృష్టిలో ఉంచుకుని అధిక దిగుబడి,ఉత్పత్తి అనే విధానంతో పాటు ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తి అనే విధానంతో వ్యవసాయ రంగం ముందుకు వెళ్లాల్సి ఉందని ఈ సందర్భంగా ఉప కులపతి ఒక ప్రకటనలో వివరించారు.ఆరోగ్యకరమైన ఆహారవ్యవస్థకు పునాది పంటల మార్పిడే అని అయన అభిప్రాయ పడ్డారు.అదే విధంగా వివిధ రసాయనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉందని అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.ఈ పంటల మార్పిడిని ప్రోత్సహించడం పై రైతుల అభిప్రాయాలను సేకరించడం కోసమే ఈ సదస్సు నిర్వహిస్తున్నామని జానయ్య తెలిపారు.దీనిలో రైతులు,శాస్త్రవేత్తలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెల్లడించిన సూచనలు,అభిప్రాయాలని క్రోడీకరించి పంట మార్పిడి ప్రోత్సాహానికి ఏ రకమైన విధానాలు రూపొందించాలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు.

# దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలను మణికొండ శ్రీశ్రీ బీరప్ప మల్లన్న స్వామి సదనంలో:కురుమ సంఘం చైర్మన్ జైహింద్ రావు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 2:తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలను మణికొండ డివిజన్లో శ్రీ శ్రీ బీరప్ప మల్లన్న స్వామి సదనంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కురుమ సంఘం చైర్మన్ జైహింద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,కోశాధికారి గణేష్,కమిటీ సభ్యులు యాదయ్య,శ్రీరాములు (పెద్ద), బాబు, ముత్యాలు, లక్ష్మణ్, కృష్ణ, ఆంజనేయులు, సదానంద, దశరథ్, కిట్టు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ జనాభా ఆధారంగా ప్రజాస్వామ్యానికి సమాన ప్రతినిధిత్వం

**రాజశేఖర్ ఆవుటి న్యాయవాది**



వికారాబాద్ 03ఏప్రిల్ :వికారాబాద్ జిల్లా భారతదేశం వంటి విస్తారమైన ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండటం అత్యంత ముఖ్యమైన విషయం. జనాభా మార్పులు, పట్టణీకరణ, వలసలు వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉంటుంది. ఈ అసమానతలను సరిచేసి ప్రజలకు సమాన ప్రతినిధిత్వం కల్పించడానికి ఉపయోగించే ప్రధాన విధానం డీలిమిటేషన్.డీలిమిటేషన్ అంటే దేశంలోని పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నియోజకవర్గాల సరిహద్దులు, పరిమాణం మరియు స్థానాల సంఖ్యను తాజా జనాభా గణాంకాల ఆధారంగా పునర్వ్యవస్థీకరించే ప్రక్రియ. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రతి నియోజకవర్గంలో సాధ్యమైనంత వరకు సమాన జనాభా ఉండేలా చూసి, ప్రతి ఎంపీ లేదా ఎమ్మెల్యే ఒకే స్థాయి ప్రజలను ప్రతినిధ్యం వహించేలా చేయడం. ఈ విధానం ద్వారా ప్రజాస్వామ్యంలో సమానత్వం బలపడుతుంది.భారత రాజ్యాంగం ఈ ప్రక్రియకు స్పష్టమైన ప్రాతిపదికను అందించింది. ప్రతి జనగణన తర్వాత పార్లమెంట్ స్థానాల పునర్విభజనకు ఆర్టికల్ 82, రాష్ట్ర అసెంబ్లీ స్థానాల పునర్విభజనకు ఆర్టికల్ 170 మార్గదర్శకత్వాన్ని ఇస్తాయి. ఈ ప్రక్రియను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ కమిషన్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి నాయకత్వం వహిస్తారు; ఎన్నికల సంఘం మరియు రాష్ట్రాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. కమిషన్ తీసుకునే నిర్ణయాలు తుది నిర్ణయాలుగా పరిగణించబడతాయి మరియు కోర్టులో సవాలు చేయడం సాధ్యం కాదు.డీలిమిటేషన్ యొక్క ముఖ్య లక్ష్యం సమాన ప్రతినిధిత్వం. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎక్కువ స్థానాలు ఇవ్వడం, తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలకు తక్కువ స్థానాలు ఇవ్వడం ద్వారా ప్రతి ఓటుకు సమాన విలువ కల్పించడం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకాన్ని పెంచుతుంది మరియు ప్రాంతాల మధ్య అసమానతలను తగ్గిస్తుంది.భారతదేశంలో ఇప్పటివరకు 1952, 1963, 1973 మరియు 2002లో ప్రధానంగా నాలుగు సార్లు డీలిమిటేషన్ జరిగింది. అయితే 1976లో జనాభా నియంత్రణ చర్యలను ప్రోత్సహించడానికి స్థానాల పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అందువల్ల 2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు.2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ దేశ రాజకీయ సమతౌల్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తాజా జనాభా గణాంకాల ఆధారంగా ఉత్తర భారత రాష్ట్రాలకు పార్లమెంట్ స్థానాలు పెరగవచ్చు. అదే సమయంలో జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉండొచ్చు. ఈ పరిస్థితి ప్రాంతీయ సమతౌల్యంపై చర్చలకు దారితీస్తోంది.డీలిమిటేషన్ ప్రక్రియకు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. జనాభా ఆధారంగా స్థానాలు మారడం వల్ల అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే భావన ఉంది. అలాగే రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాల సరిహద్దులు మార్చే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఈ ప్రక్రియను పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం అత్యంత అవసరం.మొత్తంగా చూసుకుంటే, డీలిమిటేషన్ అనేది కేవలం నియోజకవర్గాల సరిహద్దుల మార్పు మాత్రమే కాదు; ఇది ప్రజాస్వామ్యానికి హృదయం లాంటిది. ప్రతి పౌరుడికి సమాన ప్రతినిధిత్వం కల్పించడమే దీని అసలు లక్ష్యం. సమర్థవంతమైన మరియు నిష్పక్షపాత డీలిమిటేషన్ ద్వారా మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది.

# యస్.బి.ఐ.టి. లో అట్టహాసంగా ఆరోహన్ - 26

**- ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు**

**- ముఖ్య అతిథిగా హాజరైన డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్. రామస్వామి**




ఖమ్మం, :: ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆరోహన్ - 2026 విద్యార్థుల కేరింతల నడుమ వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో 40 కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించి వాటి పనితీరు గురించి పూర్తిగా వివరించారు. తొలుత ఆరోహన్ కార్యక్రమాన్ని డి.ఆర్.డి.ఒ. డి.జి.యమ్., భారత్ డైనమిక్స్ లిమిటిట్ డిప్యూటి జనరల్ మేనేజర్ రామస్వామి సౌందర్యరాజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రామస్వామి మాట్లాడుతూ ప్రస్తుత కృతిమ మేధస్సు యుగంలో ఉద్యోగభద్రత, ఉద్యోగాలపై ఆందోళన ఉన్న నేపద్యంలో కృతిమ మేధస్సుకు సరియైన సమాధానం మానవ మేధస్సే అని అన్నారు. మానవ మేధస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేస్తే విద్యార్థుకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రస్తుత యుగంలో డ్రోన్ టెక్నాలజి బహుళ




ప్రయోజనాలను సమకూరుస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అంశంపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూతన ఆవిష్కరణల కోసం ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసామని తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే హ్యాకథాన్, ఐడియాథాన్ వంటి పోటీలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూన్నారని తెలిపారు. దీనికంతటికి రోజురోజుకి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తాము శిక్షణను ఇవ్వడమే కారణమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మట్లాడుతూ విద్యార్థులు వారి సొంత ఆలోచనలతో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నూతన ఆలోచనలతో ఆరోహన్ 2026 సందర్భంగా ప్రాజెక్ట్ ఎక్స్‌ఫోలను ప్రదర్శించటం కళాశాలకు గర్వకారణమన్నారు. వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ రోబోటెక్నాలజీలో ఈ ఆరోహన్ ప్రారంభ ఉత్సవాలు నిర్వహించడం కళాశాలకు ఉన్న సాంకేతిక సత్తాను తెలియచేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోహన్ 2026 టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా ఇతర కళాశాలల నుండి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని పోటీతత్వాన్ని చాటారన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన చేసారని ఆయన వెల్లడించారు.

**- ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో**

ఆరోహన్ 2026 టెక్నికల్ ఎక్స్‌పో సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 40 ప్రాజెక్టులు అతిధులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల వివరణలో ప్రారంభం నుంచి ఏవిధమైన టెక్నికల్ విధానాన్ని అవలంభించారో వంటి వివరాలు అతిధులు తెలుసుకొని వారిని అభినందించారు. అనంతరం వివిధ ఇంజనీరింగ్ విభాగాలలో జరిగిన సాంకేతిక పోటీలైన కోడ్ డిబగ్గింగ్, సర్క్యూట్రిక్స్, క్విజ్, యంగ్ మేనేజర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు.

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఖమ్మం, యస్.బి.ఐ.టి. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోహన్ టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా క్లాసికల్, వెస్టన్, బ్రేక్ తదితర నృత్యాలు ప్రదర్శించి చూపరులను మైమరింప చేసారు. అదేవిధంగా గ్రూప్ డ్యాన్స్‌లతో కూడా విద్యార్థులను




హోరెత్తించారు. మొత్తం మీద ఆరోహన్ 2026 కార్యక్రమం విద్యార్థుల కేరింతల నడుమ వారికి ఆనందాన్ని ఇస్తూ ముగిసంది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్,సి సి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

## కార్పొరేటర్ గద్దె బాబు



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 03 :డివిజన్ అభివృద్ధిలో భాగంగా వివిధ గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్, సిసి రోడ్లు,నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు గుత్తేదారులకు ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ పరిధి బొల్లికుంట,జాన్ పీరిల్ ఆదర్శ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,జాన్ పీరిల్,ఆదర్శ నగర్ లో గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీటి సమస్య ఏర్పడింది.ఈ సమస్యను మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా కుప్పలగుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి ఆదర్శ నగర్ కు భగీరథ వాటర్ వెళ్లేవిదంగా ప్రత్యేక నిధులు మంజూరు చేపించి పైప్ లైన్ ప్రారంభించి వేపించడం జరిగింది.ఇక నుండి ఆదర్శ నగర్ కు భగీరథ వాటర్ సమస్య తీరనుంది అని తెలుపుతూ,బొల్లికుంట లో సి సి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ ఇన్స్పెక్టర్ శ్రావణ్,కాంట్రాక్టర్ సంతోష్ నాయక్,సుమన్,సొల్తీ నరేందర్,ఎస్కేయాకుబ్,జనుపాల హరీష్,సాయి చందు,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని కలిసిన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్



మహేశ్వరం ఏప్రిల్ 03:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది అన్నారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. లేమరు మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి మరియు అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం లేమూరులోని వి6 బండ నవీన్, కుమార్తె అకాల మరణం చెందడం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ సప్న శ్రీనివాస్ యాదవ్,పత్రిక విలేకరులకు తెలియజేశారు



# దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులు

## అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం /ఏప్రిల్ 03: తెలంగాణ సయుధ పోరాట తొలి వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి గణ నివాళులు అర్పించారు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడని దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని,దొడ్డి కొమురయ్య అమరత్వం అందించిన చైతన్యస్ఫూర్తి మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 : స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.



## ఆ అభ్యర్థులను మాజీ సైనికులుగా పరిగణించవచ్చా



న్యూఢిల్లీ : విభిన్నప్రతిభావంతులైన సైనిక అభ్యర్థులను మాజీ సైనికులుగా పరిగణించవచ్చా అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. శిక్షణ సమయంలో వైకల్యానికి గురైన సైనిక అభ్యర్థులకు 'మాజీ సైనికుల' హోదా కల్పించవచ్చా, వారికి ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పిస్తున్నారా అని ప్రశ్నించింది. విభిన్న ప్రతిభావంతులైన సైనిక శిక్షకుల్లో అత్యధిక శాతం మంది 30ఏళ్లలోపు వారని, వారికి ఉపాధి తప్పనిసరని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. "వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో ఉద్యోగాలు, కీలక పదవుల కోసం ఇటువంటి వ్యక్తులకు కల్పించే రిజర్వేషన్ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో బోర్డెడ్ అవుట్ క్యాడెట్‌లను కూడా మాజీ సైనికులుగా లేదా మాజీ సైనిక సిబ్బందిగా పరిగణించవచ్చా లేదా అనే అంశం చర్చకు వచ్చిన వాటిల్లో ఒకటి" అని ధర్మాసనం పేర్కొంది. శిక్షణ సమయంలో వైకల్యం, గాయాల కారణంగా సైనికులుగా అర్హత పొందలేని శిక్షకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే.

## యుద్ధం తీవ్రరూపం దాల్చితే.. తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి : చైనా హెచ్చరిక



బీజింగ్ : మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రరూపం దాల్చితే తీవ్ర పరిణామాలు ఉంటాయని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి హెచ్చరించారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌కి గురువారం వాంగ్ యి ఫోన్‌చేసి పశ్చిమాసియా ఘర్షణలపై మాట్లాడారు. మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రమైతే ప్రాంతీయ స్థిరత్వానికి, ప్రపంచ ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లుతుందని వాంగ్ అయి అన్నారు. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కాగా, ఇరాన్‌లో నెల రోజులకు పైగా కొనసాగుతున్న సంఘర్షణ వల్ల అపారమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించాయి. ఈ ఘర్షణలు సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాల భద్రత పైనా, స్థిరత్వపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. కాల్పుల విరమణ యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించడంపైనే దృష్టి పెట్టడమే తక్షణ కర్తవ్యం అని వాంగ్ ఫర్హాన్‌కి నొక్కి చెప్పినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. అదే సమయంలో ఉద్రిక్తతలు కొనసాగితే.. కీలకమైన ప్రపంచ ఇంధన కారిడార్ అయిన హోర్ముజ్ జలసంధిలో అస్థిరత కొనసాగడానికి దారితీయవచ్చునని వాంగ్ యి హెచ్చరించారు. అలాగే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్యలు ఘర్షణను పెంచకుండా ఉండాలి. అనధికారిక సైనిక చర్యలను చట్టబద్ధం చేయకూడదు. లేకపోతే పరిణామలు వినాశకరంగా ఉంటాయి. దీనివల్ల చిన్న, మధ్యతరహా దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి అని వాంగ్ పేర్కొన్నట్లు ప్రకటన పేర్కొంది. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడానికి సౌదీ అరేబియాతో కలిసి పని చేయడానికి చైనా సిద్ధంగా ఉందని వాంగ్ తెలిపారు. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడటం, పౌరులు -- సైనికేతర లక్ష్యాలపై దాడులను నిలిపివేయడం, సముద్ర మార్గాల భద్రతను నిర్ధారించడం వంటి అంశాలతో చైనా- పాకిస్తాన్‌లు చొరవతో ఐదు సూత్రాలను ప్రతిపాదించినట్లు కూడా వాంగ్ ఫర్హాన్‌తో ప్రస్తావించినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. వాంగ్ యి మాటలకు ఫైసల్ బిన్ ఫర్హాన్ స్పందించారు. ఈ యుద్ధం ప్రాంతం -- ప్రపంచంపై తీవ్రమైన ప్రభావాన్న చూపుతోంది. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, సంఘర్షణను ముగింపు పలకడానికి ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై చైనాతో సంప్రదింపులు, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి సౌదీ రాజధాని రియాద్ ఆశిస్తోందని ఆయన అన్నారు.ు

## మారిన వాతావరణం - రాష్ట్రంలో వానలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే మూడు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## కేరళలో ఏప్రిల్ 4న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న ప్రధాని



తిరువనంతపురం : కేరళలో ఏప్రిల్ 9వ తేదీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రచారాలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఎన్‌డిఎ తరపున ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోడీ శనివారం (ఏప్రిల్ 4వ తేదీ) పాల్గొననున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ పతనంతిట్ట జిల్లాలోని తిరువల్లాలో జరిగే బహిరంగకు హాజరుకానున్నారు. అలాగే తిరువనంతపురం రోడ్ షోలో ఆయన పాల్గొననున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొట్టాయం జిల్లా చంగనస్సేరిలోని ఎన్‌ఎస్‌ఎస్ కళాశాల మైదానికి మధ్యాహ్నం 3 గంటలకు మోడీ సందర్శించనున్నారు.

# హిమంత.. అస్సాం మామ



డాక్టర్ హిమంత బిశ్వ శర్మ. అస్సాం రాజకీయ సంక్లిష్టతలను అర్థం చేసుకుని, తదనుగుణంగా తనను తాను మలచుకున్న నేత. పదునైన వ్యూహాలతో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టడంలో దిట్ట. స్వయం కృషితో ఈశాన్య భారత రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగారు హిమంత. అస్సామీలు ఆప్యాయంగా 'మామ' అని పిలుచుకునేంతటి ప్రజాదరణ ఆయన సొంతం...!

### ఎన్‌ఈడీఏ రూపశిల్పి

1991 నాటి సంగతి. యువతను తిరిగి కాంగ్రెస్‌కేసి ఆకర్షించగల యువ నాయకుని కోసం నాటి ముఖ్య మంత్రి, పార్టీ సీనియర్ నాయకుడు హితేశ్వర్ సైకియా ప్రయత్నిస్తున్న రోజులు. హిమంత బిశ్వ శర్మ ఆయన కంట పడ్డారు. అలా కాంగ్రెస్‌లో చేరారు. ఐదేళ్లపాటు నిర్విరామంగా కృషి చేసి రాష్ట్రవ్యాప్తంగా తిరుగులేని నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నారు. జాలుక్‌బారి అసెంబ్లీ స్థానాన్ని తన కంచుకోటగా మార్చుకున్నారు. 1996లో తొలిసారి అక్కడ ఓడినా కుంగిపోలేదు. 2001లో అస్సాం గణ పరిషత్ సీనియర్ నాయకుడు భృగుకుమార్ ఫుకాన్‌ను ఓడించి సత్తా చాటారు. ఏడాదికే మంత్రి పదవి సాధించారు. జాలుక్‌బారి నుంచి వరుసగా ఐదు పర్యాయాలుగా అత్యధిక మెజారిటీలతో గెలుస్తూ వస్తున్నారు. దశాబ్దాల పాటు అస్సాం కాంగ్రెస్ పార్టీలో బలమైన నేతగా, సీఎం తరుణ్ గొగొయ్ కుడిచేయిగా కొనసాగారు. అలా 24 ఏళ్లు కాంగ్రెస్‌కు సేవలందించిన హిమంత, అధిష్టానంతో విభేదాల కారణంగా 2014లో పార్టీకి రాజీనామా చేశారు. 2015లో బీజేపీలో చేరారు. ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దగా ఉనికి లేని ఆ పార్టీకి అక్కడ పెద్ద దిక్కుగా మారారు. ఈశాన్య ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌ఈడీఏ)కి రూపకల్పన చేసి ఆ ప్రాంతంలో బీజేపీ తలరాతను మార్చేశారు. అస్సాంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టారు.

### కేబినెట్ ఆన్ వీల్స్

గువాహటిలోని కాటన్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చి రాష్ట్రాన్ని ఏలిన ఏడో నేతగా హిమంత నిలిచారు. ఆయన నాయకత్వంలో అస్సాం అశాంతి నుంచి బయటపడింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న తొలి అస్సాం సీఎంగా హిమంత నిలిచారు. తెల్లవారుజాము వేళ కూడా క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయడం ఆయన స్టైల్. సీఈఓ తరహా పనితీరుతో ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా గ్రామీణ జిల్లాల్లో అధికారిక సమావేశాలు నిర్వహిస్తూ 'కేబినెట్ ఆన్ వీల్స్'తో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

### వివాదాలు, మరకలు

మియా (బెంగాలీ మాట్లాడే ముస్లిం)లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని హిమంత ప్రకటించడం వివాదాస్పదమైంది

వలసదారులపై హిమంత రైఫిల్ ఎక్కుపె ట్టినట్టుగా చిత్రించిన 'పాయింట్ బ్లాంక్' వీడియో అత్యంత వివాదాస్పదంగా మారింది. దీనిపై అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఫిర్యాదులు చేశారు. వామపక్ష పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. హిమంత మాత్రం అది ఫేక్ అని కొట్టిపారేశారు.

ప్రభుత్వ నిధులతో నడిచే అన్ని మదర్సాలనూ సాధారణ పాఠశాలలుగా మార్చాలన్న హిమంత నిర్ణయంపై భారీ నిరసనలు వ్యక్తమయ్యాయి. 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగా ప్రభుత్వ, అటవీ భూముల నుంచి వేలాది మందిని వెళ్లగొట్టారు. వారిలో బెంగాలీ మా ట్లాడే ముస్లింలే అధికంగా ఉండటంతో, వారిని ఉద్దేశపూర్వకంగానే లక్ష్యం చేసుకున్నా రని ఆరోపణలొచ్చాయి.

### వ్యక్తిగత జీవితం

హిమంత 1969 ఫిబ్రవరి 1న జోర్హాట్‌లో జన్మించారు. తండ్రి కైలాశ్‌నాథ్ శర్మ సాహితీవేత్త. అలా హిమంత పుస్తకాలు, మేధో చర్చల నడుమ పెరిగారు. పాఠశాల విద్యార్థిగానే ఆదివాసీల హక్కుల ఉద్యమం పట్ల ఆకర్షితుడయ్యారు. గువాహటి కాటన్ వర్సిటీ విద్యార్థి సంఘానికి మూడుసార్లు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉంటూనే చదువులోనూ రాణించారు. పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేశారు. అప్పటికి ఆయన ఎమ్మెల్యే కావడం విశేషం. రాజకీయాల్లోకి రాకముందు గువాహటి హైకోర్టులో ఐదేళ్లు సొలిసిటర్‌గా కూడా పనిచేశారు. హిమంత భార్య రినికి భుయాన్ శర్మ రాష్ట్రంలో మీడియా టైకూన్‌గా పేరొందారు. వారికి కొడుకు, కూతురున్నారు.

# పేరులో నేముంది?

## కేరళలో పార్టీలకు పేర్ల తంటా ఒకే పేరుతో బరిలో పలువురు అధికార, విపక్ష కూటముల్లో గుబులు




కేరళలో అసెంబ్లీ ఎన్నికల పోరు పరాకాష్టకు చేరుకుంటోంది. అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీ ఎఫ్ హోరాహోరీ తలపడుతుండగా బీజేపీ సార థ్యంలోని ఎన్డీఏ కూడా ఉనికి చాటుకునే ప్రయ త్నాల్లో ఉంది. అయితే ప్రధాన పార్టీలకు 'పేర్ల గొడవ' పెద్ద తలనొప్పిగా మారేలా కనిపిస్తోంది. తమ అభ్యర్థుల పేరుతోనే ఉన్న పలువురు వ్యక్తులు పోటీలో ఉండటంతో అవి తల పట్టుకుంటున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసేలోగా వారిని నయానో భయానో బరి నుంచి తప్పించే పనిలో పడ్డాయి. లేదంటే వాటి ఓట్లకు ఎంతో కొంత గండి పడే పరిస్థితి నెలకొంది. అన్ని స్థానాల్లోనూ అధికార, విపక్ష కూటముల నడుమ హోరాహోరీ పోరు నెలకొన్న నేపథ్యంలో కొన్ని ఓట్లు తగ్గినా తమ గెలుపోటములే ప్రభావితం అవుతాయంటూ పార్టీలన్నీ ఆందోళన చెందుతున్నాయి.

### విజయన్‌పై విజయన్

ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోటీ చేస్తున్న ధర్మదాం నియోజకవర్గంలో కన్నూరుకు చెందిన ఎ.ఎం.విజయన్ అనే మరో వ్యక్తి కూడా ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశాడు! తిరువంబాడిలో ముస్లిం లీగ్ నేత ఖాసింపై అదే పేరుతో ఉన్న మరో ఇద్దరు పోటీ చేస్తున్నారు. ఎర్నాకులం జిల్లా కాలంసెరి స్థానంలో మంత్రి పి.రాజీవ్ కూడా ఇలాంటి పరీక్షే ఎదుర్కొంటున్నారు. రాజీవ్ పేరుతో అక్కడ ఒక స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. అంబలపుజ స్థానంలో సీపీఎం సీనియర్ నేత జి.సుధాకరన్‌కు టికెట్ దక్కకపోవడంతో ఆయన రెబెల్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సుధాకరన్ అనే పేరున్న మరో అభ్యర్థి కూడా అక్కడ పోటీ చేస్తున్నారు. కోయిలాండిలో కాంగ్రెస్ నేత కె.ప్రవీణ్‌కుమార్‌పై అదే పేరుతో ఉన్న మరో అభ్యర్థి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రమేశ్ చెన్నితాల పోటీ చేస్తున్న హరిపాద్ స్థానంలో రమేశ్ అనే మరో వ్యక్తి బరిలో ఉన్నారు. ఇరింజలకుండ స్థానంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి థామస్ ఉన్నితాన్‌కు థామస్ అనే స్వతంత్రుని నుంచి సవాలు ఎదురవుతోంది.

### బైపోర్‌లో గమ్మత్తు

కోజికోడ్ జిల్లాలోని బైపోర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ నేత పి.వి.అన్వర్ బరిలో ఉండగా అదే పేరుతో ఏకంగా మరో నలుగురు పోటీ చేస్తున్నారు! ఎల్డీఎఫ్ తరఫున పర్యాటక మంత్రి పి.ఎ.మహ్మద్ రియాజ్ పోటీ చేస్తున్నారు. అదే పేరుతో మరో ఇద్దరు కూడా బరిలో ఉన్నారు! వట్టియూర్కవు అసెంబ్లీ స్థానంలోనూ ఇదే పరిస్థితి. సిట్టింగ్ ఎమ్మెల్యే వి.కె.ప్రశాంత్‌పై కె.ప్రశాంత్ అనే స్వతంత్రుడు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి కె.మురళీధరన్ పోటీ చేస్తుండగా అదే పేరుతో మరో అభ్యర్థి కూడా బరిలో నిలిచారు.

### ప్రధాన పార్టీలకు 'ప్రసాద్'

చెర్తాల స్థానంలో ప్రధాన కూటముల అభ్యర్థులిద్దరిదీ ఒకే పేరు కావడం విశేషం. ఎల్డీఎఫ్ నుంచి మంత్రి పి.ప్రసాద్, కాంగ్రెస్ నుంచి కె.ఆర్.రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు! ఇది చాలదన్నట్టు ప్రసాద్ అనే మరో వ్యక్తి కూడా స్వతంత్రునిగా ఇక్కడ బరిలో నిలిచారు.

# ఎండ కన్నా డేంజర్.. తేమ తాపం

## 'ప్రకటించే వేడి' కన్నా 'ఫీలయ్యే హీట్' ప్రమాదకరం
## అధిక ఎండ ం గాలిలో అధిక తేమ = యమ డేంజర్
## వడగాడ్పు రోజు ప్రకటనకు అధిక ఉష్ణోగ్రతను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్న ఐఎండీ



ఉష్ణోగ్రతతోపాటు గాలిలో సాపేక్ష తేమను కూడా జోడించి లెక్కిస్తేనే వాస్తవంగా అనుభవంలోకి వచ్చే తాపం తీవ్రత ఎంతో తెలుస్తుందంటున్న నిపుణులు దేశంలో మనకు తెలియకుండానే మన మనుగడకు ప్రమాదకరమైన స్థాయికి దగ్గరగా ఉన్న అధిక ఉష్ణోగ్రతలను ఇప్పటికే అనుభవిస్తున్నామా? హీట్ వేవ్ (వడగాడ్పుల) ముప్పును లెక్కగట్టేటప్పుడు ఒక్క ఉష్ణోగ్రతను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటూ ప్రమాదకరమైన వేడి ముప్పును ముందుగా తెలుసుకోలేకపోతున్నామా? అధిక ఉష్ణోగ్రతతోపాటు అప్పటి గాలిలో సాపేక్ష తేమ (రిలేటివ్ హ్యుమిడిటీ) శాతాన్ని కూడా కలిపి లెక్కించటం ప్రారంభించాలి. వాస్తవికమైన మనం ఫీలయ్యే వేడి ముప్పు తీవ్రతను ముందుగా గుర్తించటానికి, సహాయక చర్యల సన్నద్ధతను పెంచుకోవటానికి ఇది అవసరమని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### వెట్--బల్బ్ ఉష్ణోగ్రత అంటే?

ఉష్ణోగ్రతతోపాటు గాలిలో సాపేక్ష తేమను కూడా పరిగణనలోకి తీసుకోవటాన్ని వెట్--బల్బ్ ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతి అంటారు. వేడి ఒత్తిడి అంచనాలో ఉష్ణోగ్రతతోపాటు గాలిలో తేమను కలపటం ఎందుకు అంటే.. వేడి వాతావరణంలో ఉన్నప్పుడు మనకు చెమట పడుతుంది. వేడిని తట్టుకునే ప్రక్రియలో చెమట శరీరానికి ఉపయోగపడుతుంది. చర్మంపై నుంచి చెమట ఎంతగా ఆవిరైపోతోందనే దానిపై ఈ ప్రక్రియ ఎంత సమర్థవంతంగా జరుగుతోందనేది ఆధారపడి ఉంటుంది. గాలిలో అధిక తేమ ఉన్న పరిస్థితిలో, శరీరం సహజ శీతలీకరణ యంత్రాంగానికి అంతరాయం కలుగుతుంది. చెమట ఆవిరి కానప్పుడు, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది తీవ్రమైతే అలసట, వడదెబ్బ తగులుతాయి. తీవ్రమైన సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది. వేడి, తేమ వల్ల కలిగే ఈ మిశ్రమ ఒత్తిడిని వెట్--బల్బ్ ఉష్ణోగ్రత ద్వారా అంచనా వేస్తారు. వాతావరణ ప్రజారోగ్య స్థితిగతుల అంచనాల్లో ఇదొక కీలకమైన కొలమానమైనా, మన దేశంలో ఇంకా తక్కువగానే ఉపయోగిస్తున్నారు.

### ఉష్ణోగ్రత కన్నా తేమే ముఖ్యం

కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎం.నాయర్ రాజీవన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ విషయంపై ఇలా అన్నారు.. 'ప్రస్తుతం మనం తేమ ప్రభావాలపై తగినంత శ్రద్ధ పెట్టటం లేదు. కానీ మన ఆరోగ్యంపై ప్రభావం విషయానికి వస్తే, పెరుగుతున్న ఉష్ణోగ్రతతోపాటు తేమ కూడా అంతే ముఖ్యమైనది లేదా అంతకంటే ఎక్కువ ముఖ్యమైనది'.

### 'డ్రై హీట్' ఒక్కటే ప్రామాణికమా?

భారతీయ వాతావరణ శాఖ (ఐఎండీ) నిర్దేశించే ప్రాథమిక ప్రమాణాల ప్రకారం.. మైదాన ప్రాంతాల్లో 40 (కొండ ప్రాంతాల్లో 30, కోస్తా తీర ప్రాంతాల్లో 37) డిగ్రీల సెల్సియస్ దాటితేనే ప్రస్తుతం వడగాడ్పు (హీట్‌వేవ్స్)ను అధికారికంగా ప్రకటిస్తున్నారు. ఈ స్థాయి కన్నా 4.5--6.4 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రత పెరిగితే 'వడగాడ్పు'రోజుగా, 6.4 డిగ్రీల కన్నా పెరిగితే 'తీవ్ర వడగాడ్పు'రోజుగా ప్రకటిస్తున్నారు. అయితే, ఉష్ణోగ్రతతోపాటు గాలిలోని సాపేక్ష తేమను ప్రాథమిక ప్రమాణంగా ఐఎండీ పరిగణనలోకి తీసుకోవడం లేదు. హీట్‌వేవ్స్ ప్రకటనకు సాపేక్ష తేమను ఐఎండీ ప్రాథమిక ప్రమాణంగా కాకుండా సెకండరీ విషయంగానే పరిగణించటం వల్ల ఈ ముప్పు ప్రాణాంతకంగా మారుతోంది. దీన్ని 'డ్రై హీట్'ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతి అంటారు. పగటి ఉష్ణోగ్రత ఐఎండీ ప్రమాదకరమని భావించినంత పెరగనప్పుడు కూడా, గాలిలోని అధిక సాపేక్ష తేమ వల్ల, ప్రజలు ప్రమాదకరమైన వడగాడ్పుల ముప్పును అనుభవిస్తున్నారు. ఇంట్లో ఉన్నా, వృద్ధులు, పిల్లలతోపాటు ఆరుబయట పనిచేసే వారు వడదెబ్బకు గురవుతున్నారు. గాలిలో తేమ శాతం సాధారణంగా ఎక్కువగా ఉండే కోస్తా తీర ప్రాంతాల్లో, కాంక్రీటు అరణ్యాలుగా మారిన నగర, పట్టణ ప్రాంతాల్లో వాతావరణ మార్పు నేపథ్యంలో ఈ ముప్పు పెరుగుతోంది. హీట్ స్ట్రోక్ మరణాలు ఎక్కువ కావటానికి ఇదొక ముఖ్య కారణంగా చెబుతున్నారు. వడగాడ్పుల ప్రభావం ప్రజలపై ఉన్నా, అధికారికంగా ప్రకటించనందున, ప్రభుత్వ యంత్రాంగంలో, ప్రజల్లో సంసిద్ధత, అప్రమత్తత లోపిస్తోంది. నివారించదగిన వడగాడ్పు మరణాల రేటు పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు, బాధితులకు వైద్య సహాయంలో, సహాయక చర్యల్లో, వడగాడ్పు మృతులకు పరిహారం చెల్లింపుల్లోనూ ఇది ప్రతిబంధకంగా మారుతోంది. డ్రై హీట్ పద్ధతికి బదులు వెట్--బల్బ్ ఉష్ణోగ్రత లెక్కింపు పద్ధతిని అనుసరించటమే దీనికి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# టాలీవుడ్ హీరోయిన్ల రెమ్యూనరేషన్లపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది



గతంలో ఒకటి లేదా రెండు చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన కొందరు హీరోయిన్లు.. ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం వీరి హీట్ పుట్టించే ఫోటోలు, గ్లామర్ పోస్టులు తరచుగా కనిపిస్తూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీరి కెరీర్ గ్రాఫ్ పై, అలాగే పారితోషికాలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఒకటి రెండు హిట్లు సాధించిన కొంతమంది హీరోయిన్లు, నిర్మాతలు సంప్రదించినప్పుడు ఒక్క సినిమాకు కోటి రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారట. అయితే ప్రస్తుతం మార్కెట్ పరిస్థితి మారిపోవడంతో, నిర్మాతలు అంత భారీ మొత్తాలు చెల్లించడానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో వారికి కొత్త అవకాశాలు తగ్గుతున్నాయని తెలుస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. నిజానికి ఒక హీరోయిన్ కు మార్కెట్ ఉండాలంటే వరుసగా సినిమా అవకాశాలు రావడం చాలా ముఖ్యం. కానీ ఎక్కువ పారితోషికం ఆశిస్తూ అవకాశాలను వదులుకుంటే, తర్వాత అవకాశాలు దొరకని పరిస్థితి వస్తుందని చెప్పాలి. ఈ నేపథ్యంలో కొంత మంది నిర్మాతలు తక్కువ బడ్జెట్ సినిమాలపై దృష్టి పెట్టడంతో, హీరోయిన్లకు ఇచ్చే రెమ్యునరేషన్ కూడా గణనీయంగా తగ్గించాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్స్ నుంచి వచ్చే ఆదాయం కూడా గతంతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం. థియేటర్లలో కూడా కలెక్షన్లు ఆశించినంతగా రాకపోవడంతో, నిర్మాతలు ఖర్చు తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రభావం మొదటగా హీరోయిన్ల పారితోషికాలపై పడుతుందని వినికిడి. ఇప్పటికే కొంతమంది నిర్మాతలు ఒక్కో హీరోయిన్ కు 8 నుంచి 15 లక్షల మధ్యే పారితోషికం ఇవ్వాలని భావిస్తున్నారట. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఈ నేపథ్యంలో కొత్తగా వస్తున్న హీరోయిన్ల కు అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మరాఠీ, కన్నడ వంటి ఇతర భాషల నుంచి వచ్చిన కొత్త వాళ్ళు తక్కువ పారితోషికంతో వరుసగా అవకాశాలు దక్కించుకుంటున్నారు. దీంతో వారు ఒకేసారి మూడు నుంచి నాలుగు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో, ఓ హీరో లేదా నిర్మాత అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ పారితోషికం ఇచ్చి హీరోయిన్ ను తీసుకుంటారని, కానీ అది తాత్కాలికమేనని చెప్పాలి. సందీప్‌రెడ్డి వంగని ఆకాశానికి ఎత్తేస్తున్న నిర్మాత! అలాంటి ఒకటి రెండు అవకాశాలు వచ్చినా, అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అవ్వొచ్చు. మొత్తానికి ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో ఖర్చులను నియంత్రించే దిశగా మార్పులు జరుగుతున్నాయి. ఆ మార్పుల్లో భాగంగా హీరోయిన్ల పారితోషికాలు కూడా తగ్గే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తమ డిమాండ్లను మార్చుకుంటేనే హీరోయిన్లు వరుస అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశముంది. మరేం జరుగుతుందో చూడాలి

# ప్రదీప్ రంగనాథన్‌కు 50 కోట్లా



వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు అందించిన హీరోతో సినిమా చేయడానికి నిర్మాతలు ఎగబడడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ హీరోను లాక్ చేయడం కోసం మార్కెట్ స్థాయిని మించి, కొంచెం ఎక్కువ పారితోషకం ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తారు. అలా అని ఆ హీరో మీద పెట్టగలిగే గరిష్ట బడ్జెట్ మొత్తాన్ని కేవలం పారితోషకం రూపంలో ఇస్తారంటే వినడానికి విడ్డూరంగా అనిపించక మానదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్‌కు ఏకంగా రూ.50 కోట్లు పారితోషకంగా ఇవ్వబోతోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇలాగే ఇప్పుడు అందరికీ కామెడీగా తోస్తోంది. ప్రదీప్ ఇప్పటికే మైత్రీ సంస్థలో 'డ్యూడ్' మూవీ చేశాడు. ఆ సినిమా వంద కోట్ల వసూళ్లు రాబట్టింది. కానీ షేర్ రూ.50 కోట్ల లోపే వచ్చింది. సినిమాకు రూ.50 కోట్ల పైగానే ఖర్చయింది. ఆ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ రూ.15 కోట్ల మేర పారితోషకం అందుకున్నాడు. ూాశ్రీంశీ =ఋఽ - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ూాఽజవఠీఅంవఎవత్ అలాంటిది ఇప్పుడు దాని మీద మూడు రెట్ల పారితోషకంతో అతను మైత్రి సంస్థలో సినిమా చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్క్రీన్ ప్లే మాస్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ సీనియర్ దర్శకుడు చంద్రశేఖర్ యేలేటి.. ప్రదీప్ హీరోగా మైత్రీ సంస్థలో సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. తనకు తమిళంలో విపరీతమైన డిమాండ్ ఉన్నప్పటికీ.. మరోసారి తెలుగు బేనర్లో, పైగా తెలుగు దర్శకుడితో సినిమా చేయడానికి ప్రదీప్ ఒప్పుకోవడం విశేషమే. ఈ చిత్రానికి 'డ్యూడ్' కంటే ఎక్కువ పారితోషకం తీసుకుంటే ఆశ్చర్యమేమీ లేదు. మహా అయితే రూ.20-25 కోట్ల మధ్య రెమ్యూనరేషన్ తీసుకుంటాడేమో-రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! కానీ ఏకంగా రూ.50 కోట్లు అని తమిళ మీడియా జనాలు రిపోర్ట్ చేస్తుండడమే విడ్డూరం. పేరున్న తమిళ పీఆర్, క్రిటిక్ హ్యాండిల్స్ అన్నీ ప్రదీప్ రెమ్యూనరేషన్ గురించి టెంప్లేట్ ట్వీట్లు వేసేస్తున్నాయి. తమిళ హీరో కోసం తెలుగు నిర్మాతలు వెంపర్లాడుతున్నారనే ఫీలింగ్ తెప్పించడానికే ఈ పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ వాస్తవం ఏంటంటే.. తమిళంలో దర్శకులు, నిర్మాతల పనితనం తగ్గిపోవడంతో అక్కడి హీరోలు తెలుగు డైరెక్టర్లు, నిర్మాతల వైపు చూస్తున్న మాట వాస్తవం. ఇది గుర్తించకుండా పారితోషకం గురించి ఇలా ఫేక్ వార్తలు సృష్టించడమే విచిత్రం.

# అడివి శేష్ 'డెకాయిట్': సెన్సార్ పూర్తి.. ట్రైలర్ ఎప్పుడంటే




టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ ఎంచుకునే కథలు ఎప్పుడూ డిఫరెంట్ గా ఉంటాయి. 'క్షణం' నుంచి 'హిట్ 2' వరకు ఆయన కెరీర్ గ్రాఫ్ చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. ఇప్పుడు అదే బాటలో 'డెకాయిట్' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. షానియల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందింది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో అడివి శేష్ మునుపెన్నడూ లేని విధంగా చాలా రగ్గడ్ లుక్ లో కనిపించబోతున్నారు. పోస్టర్స్ మాస్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యాయి. 'ఒక ప్రేమ కథ' అనే ట్యాగ్ లైన్ ఉన్నప్పటికీ, సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని మేకర్స్ హింట్ ఇచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి విడుదల కాబోతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇక ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'డెకాయిట్' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమాలో ఉన్న ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్ కారణంగా ఈ సర్టిఫికేట్ లభించినట్లు తెలుస్తోంది. సెన్సార్ సభ్యులు సినిమా చూసి పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారనే వార్త ఫిలిం నగర్ లో వినిపిస్తోంది. కథలో ఉన్న ట్విస్టులు, శేష్ పర్ఫార్మెన్స్ సినిమాకు ప్లస్ అవుతాయని అంటున్నారు. అలాగే సినిమా ట్రైలర్ ను ఈ నెల 4న రిలీజ్ చేయనున్నారు. సాధారణంగా శేష్ సినిమాలకు క్లాస్ ఆడియన్స్ సపోర్ట్ ఎక్కువగా ఉంటుంది. కానీ 'డెకాయిట్' తో మాస్ యూత్ ను కూడా గట్టిగా ఎట్రాక్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అందుకే ప్రమోషన్లలో హీరోయిజం, మాస్ ఎలిమెంట్స్ ను ఎక్కువగా హైలైట్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలవడంతో సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది.సినిమా కథాంశం ప్రేమ, నమ్మకద్రోహం, ప్రతీకారం అనే మూడు ప్రధాన అంశాల చుట్టూ తిరగనుంది. అడివి శేష్ గత చిత్రాల కంటే ఇది చాలా డిఫరెంట్ గా, రఫ్ గా ఉండటంతో అభిమానులు ఆయన మేకోవర్ కు ఫిదా అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, అనురాగ్ కశ్యప్ లాంటి వెర్సటైల్ నటుడు విలన్ గా ఉండటం సినిమాకు మరింత బలాన్ని ఇస్తోంది. ప్రకాష్ రాజ్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు.మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లతో సినిమాపై ఉన్న క్యూరియాసిటీని పెంచుతున్నారు. అడివి శేష్ తన మార్క్ ట్విస్టులతో ఈసారి ఎలాంటి థ్రిల్ ఇస్తారో చూడాలి. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ చిత్రం విడుదల కాబోతోంది కాబట్టి, పాన్ ఇండియా స్థాయిలో రాబోయే ట్రైలర్ కూడా ఇంపాక్ట్ క్రియేట్ చేయాల్సి ఉంటుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ధురంధర్ తర్వాత రామాయణ.. మరి వారణాసి



బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది.

బాలీవుడ్ లో రెండు పార్టుల సినిమాల ట్రెండ్ మళ్లీ ఊపందుకుంటోంది. రీసెంట్ గా విడుదలైన ధురంధర్ సినిమా రెండు పార్టులుగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఆ మూవీ రెండు భాగాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు కలెక్షన్ల పరంగా కూడా రికార్డులు సృష్టించాయి. దీంతో పెద్ద కథలను రెండు భాగాలుగా తెరకెక్కించే ట్రెండ్ మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ పౌరాణిక చిత్రం రామాయణపై పడింది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఆ మూవీ ఇప్పటికే రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ ద్వారా ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. ూాశ్రీంశీ =ఋఽ - కథలపై బాలయ్య ఫోకస్ మారిందా? ూాఽజవఠీఅంవఎవత్ భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్ తో ఆ చిత్రం తెరకెక్కుతున్న నేపథ్యంలో, రెండు భాగాలుగా విడుదల చేయడం సరైన నిర్ణయమని అంతా అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అదే వారణాసి సినిమా గురించి. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఇందులో రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ కూడా ఉండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆ సినిమాను కూడా రెండు భాగాలుగా విడుదల చేస్తారా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. తెలుగు సినీ పరిశ్రమలో సీక్వెల్ ట్రెండ్ ను పాపులర్ చేసిన వ్యక్తి రాజమౌళి. ఆయన తెరకెక్కించిన బాహుబలి సినిమాను రెండు భాగాలుగా విడుదల చేసి సంచలనం సృష్టించారు.- యూనిక్ లుక్: -రామాయణం- కోసం రణబీర్ భారీ ప్రయోగం! ఆ తర్వాత నుంచి పెద్ద కథలు రెండు పార్టులుగా చెప్పే ధోరణి బలపడింది. అయితే రాజమౌళి తన ప్రతి సినిమాను రెండు భాగాలుగా తీస్తారని మాత్రం కాదు. ఉదాహరణకు ఆయన తీసిన ఆర్ఆర్ఆర్ ఒకే భాగంగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. వారణాసి సినిమాపై కూడా ఇదే ప్రశ్న ఎదురవుతుంది. ఆ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించే ఆలోచన ఉందా లేదా అనే దానిపై ఇప్పటివరకు స్పష్టత లేదు. గతంలో రాజమౌళి ఆ ప్రాజెక్ట్ ను రెండు భాగాలుగా తీసే ఆలోచన లేదని సంకేతాలు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే కథ, విజువల్ స్కేల్ ను బట్టి ఫైనల్ గా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. మొత్తానికి, ధురంధర్ విజయంతో ప్రారంభమైన ఆ చర్చ రామాయణతో మరింత బలపడింది. ఇప్పుడు అందరి చూపు వారణాసిపై ఉంది. అది కూడా రెండు భాగాలుగా వస్తుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్నది తెలుసుకోవాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# టాప్ లేపుతున్న 'చిరుత' పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన -చిరుత- చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న భామ నేహా శర్మ. ప్రస్తుతం ఈ -చిరుత- పిల్ల సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ప్రసిద్ధ ఫ్యాషన్ మ్యాగజైన్ -గ్రాజియా- కవర్ పేజీ కోసం శర్మా గాళ్ చేసిన ఫోటోషూట్ నెట్టింట మంటలు పుట్టిస్తోంది. బ్లాక్ థీమ్డ్ డిజైనర్ డ్రెస్సులో నేహా తన అందచందాలను ఆరబోస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తోంది. ఈ కవ్విస్తున్న తీరు చూస్తుంటే శర్మ గాళ్ గ్లామర్ డోస్ గతంలో కంటే ఇప్పుడు పీక్స్‌కు చేరుకుందని అర్థమవుతోంది. చీవ౱ ఁ్ఋఎూాశ్రీంశీ =ఋఽ - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! ూాఽజవఠీఅంవఎవత్ నేహా శర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో వరుస ఫోటోషూట్లతో విపరీతంగా చెలరేగిపోతోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోటోలు, చిట్టి పొట్టి నిక్కర్లు, బికినీ వీడియోలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. గ్రాజియా కవర్ పేజీపై ఆమె కనబరిచిన ముగ్ధమనోహర రూపం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఎంతో ఆత్మవిశ్వాసంతో, మునుపెన్నడూ లేని విధంగా తన బోల్డ్ లుక్స్‌తో కట్టిపడేస్తోంది. డైలమాలో స్టార్ డైరెక్టర్లు.. తాజా గ్రాజియా ఫోటోషూట్ కోసం నేహా శర్మ ఎంచుకున్న బ్లాక్ అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మేకప్ ఆర్టిస్ట్ ప్రియాంక చౌరాసియా.. హెయిర్ స్టైలిస్ట్ కింబర్లీ చు ఆమెను దేవకన్యలా తీర్చిదిద్దగా.. ఫోటోగ్రాఫర్ ఇషాన్ జాకా తన కెమెరాలో ఆ అందాలను అద్భుతంగా బంధించారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు నేహా శర్మ అసలు అదుపు తప్పింది! అంటూ క్రేజీ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. చిరుత బ్యూటీ అందం -అభినయం రెండూ ఈ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ూాశ్రీంశీ =ఋఽ - ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! ఇక నేహా శర్మ కెరీర్ విషయానికి వస్తే.. 2026లో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై ఇల్లీగల్, 36 డేస్ వంటి వెబ్ సిరీస్‌లతో తన సత్తా చాటిన నేహా.. 2026లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అలరించే వీలుందని తెలుస్తోంది. ముఖ్యంగా పంజాబీలో జస్సీ గిల్‌తో కలిసి సంజోగ్ అనే చిత్రంలో నటిస్తోంది. హిందీలో కూడా కొన్ని ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు.. ఓటీటీలో మరిన్ని క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లు చేయడానికి సిద్ధమవుతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని నేహా భావిస్తోంది. వైవిధ్యమైన పాత్రలు చేస్తూనే.. గ్లామర్ పరంగా తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంటోంది. ఏది ఏమైనా తన గ్లామరస్ పోస్టులు, అద్భుతమైన నటనతో నేహా శర్మ 2026లో కూడా ట్రెండింగ్ సెలబ్రిటీగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై శ్రీలీల..

**శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం.**




టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ఇప్పుడు కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాకుండా నేషనల్ లెవల్లో మెరిసిపోతోంది. 'హార్పర్స్ బజార్ ఇండియా' డిజిటల్ కవర్ స్టార్‌గా నిలిచిన ఈ బ్యూటీ, స్టార్ హీరోయిన్‌గా ఇండస్ట్రీ లో తనదైన ముద్ర వేస్తోంది. గ్లామర్ కంటే నిజాయితీతో కూడిన నటనకే తాను ప్రాధాన్యత ఇస్తానని చెబుతున్న శ్రీలీల.. మన ఊరి కథలే ప్రపంచాన్ని మెప్పిస్తాయని నమ్ముతోంది. తాజాగా ఆమె పంచుకున్న తన సినీ ప్రయాణం మరియు భవిష్యత్తు ఆలోచనలు ఇవే.. ూాశ్రీంశీ =ఋఽ - హీరోయిన్ ఆస్తి 74 కోట్లు - భర్త ఆస్తి కేవలం 50 లక్షలు! ూాఽజవఠీఅంవఎవత్ స్టార్‌డమ్ వెనుక నిశ్శబ్ద ప్రయాణం: శ్రీలీల ఎదుగుదల అందరికీ ఒక రాకెట్ దూకుడులా అనిపించవచ్చు, కానీ ఆమె దృష్టిలో ఇది చిన్న చిన్న అడుగులతో మొదలైన ప్రయాణం. "ఇది ఒక్కసారిగా వచ్చిన గుర్తింపు కాదు, నిశ్శబ్దంగా వేసిన అడుగులు ఇప్పుడు అందరికీ కనిపిస్తున్నాయి" అని ఆమె అంటోంది. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, పాతవి వదిలేస్తూ తనను తాను మల్చుకుంటున్నానని తెలిపింది. ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాలను మర్చిపోకుండా, సామాన్యంగా ఉండటమే తన విజయరహస్యమని ఆమె తెలిపింది.

**- డైలమాలో స్టార్ డైరెక్టర్లు..**

పుష్ప 2' నుంచి బాలీవుడ్ ఎంట్రీ వరకు: శ్రీలీల కెరీర్ ఇప్పుడు పీక్ లో ఉంది. 'పుష్ప 2' లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, తరువాత వచ్చిన 'గుంటూరు కారం'లో కీలక పాత్ర పోషించి మెప్పించింది. ఇక తాజాగా ఈ ఉగాది కి ఉస్తాద్ భగత్ సింగ్ తో అలరించింది. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ సరసన బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రాంతీయ సరిహద్దులు చెరిగిపోతున్న ఈ సమయంలో, విభిన్న పాత్రల్లో జీవించడం తనకెంతో ఇష్టమని ఆమె అంటోంది. రకరకాల లెన్స్‌ల ద్వారా ప్రపంచాన్ని చూడటం తన ప్రయాణానికి దిక్సూచిగా మారిందని వివరించింది. ఆ నటుడిని ఆకాశానికి ఎత్తేసిన పాకిస్తానీ వైఫ్! మన మూలాలే మన బలం: భారతీయ సినిమా తర్వాతి దశ గురించి శ్రీలీల ఆసక్తికరమైన విషయాలు చెప్పింది. "మన కథలు ఎంత లోకల్‌గా, మన మూలాలకు దగ్గరగా ఉంటే.. అవి అంత గ్లోబల్‌గా ప్రజలకు చేరువవుతాయి" అని ఆమె బలంగా నమ్ముతోంది. మన చిన్న పట్టణాల్లోని కథలు, మన సంస్కృతి, మన గుర్తింపును ప్రపంచ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కడా తగ్గకుండా చూపించాలని ఆమె ఆశిస్తోంది. కథలను సింప్లిఫై చేయకుండా, వాటి ఒరిజినల్ కాపాడుతూనే ప్రపంచాన్ని గెలవవచ్చని శ్రీలీల అభిప్రాయపడింది. ూాశ్రీంశీ =ఋఽ - హీరోయిన్ల రెమ్యూనరేషన్లు తగ్గుతున్నాయా కారణమేంటి వైద్య విద్యార్థి నుంచి గ్లోబల్ స్టార్ వరకు: ఒకవైపు డాక్టర్ విద్యను పూర్తి చేసి, మరోవైపు థియేటర్లను ఊపేసే హీరోయిన్ గా , ఈ రెండు భిన్నమైన పాత్రలను శ్రీలీల బ్యాలెన్స్ చేస్తున్న తీరు అద్భుతం. స్టార్‌డమ్ తలకెక్కించుకోకుండా, నిలకడగా తన లక్ష్యం వైపు దూసుకుపోతోంది. ఇక కేవలం గ్లామర్ హీరోయిన్ కాకుండా, బాధ్యతగల నటిగా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆమె తపన మెచ్చుకోదగ్గది. భవిష్యత్తులో శ్రీలీల మరిన్ని వైవిధ్యమైన కథలతో గ్లోబల్ స్టేజ్ మీద తన జెండా ఎగురవేయాలని ఆశిద్దాం..

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .